అగ్రనేత
తెలుగు దిన పత్రిక
TELTEL/2015/66279
రంగారెడ్డి  సంపుటి: 09 సంచిక :179  ఎడిటర్ : ఉప్పుగల్ల సంతోష్ కుమార్  తేది: శనివారం 14-09-2024  పేజీలు:4 వెల: 2.00

## తాను ఎక్కడా డ్రగ్స్ తీసుకోలేదు

హైదరాబాద్,తాను ఎక్కడా డ్రగ్స్ తీసుకోలేదని సినీ నటి హేమ తెలిపారు. బెంగళూరు పోలీసుల ఛార్జిషీట్‌లో తన పేరు వచ్చినట్టు తెలిసిందన్నారు. తాను డ్రగ్స్ తీసుకున్నట్లు నిరూపిస్తే దేనికైనా సిద్ధమని వ్యాఖ్యానించారు. ఛార్జిషీట్ తనకు వచ్చిన తర్వాత స్పందిస్తానన్నారు. డ్రగ్స్ రిపోర్ట్‌లో తనకు నెగిటివ్ వచ్చిందని ఛార్జిషీట్‌లో దాఖలు చేశారని తెలిసిందని చెప్పారు. ఎండిఎంఎ డ్రగ్స్ తాను తీసుకోలేదని నటి హేమ పేర్కొన్నారు. బెంగళూరు రేవ్ పార్టీ కేసులో పోలీసులు కోర్టులో ఛార్జిషీట్ దాఖలు చేశారు.రేవ్ పార్టీలో మొత్తం 88 మంది పాల్గొన్నారని, ఇందులో కొందరు డ్రగ్స్ తీసుకున్నారని ఛార్జిషీట్‌లో వెల్లడించారు. తెలుగు నటి హేమ కూడా డ్రగ్స్ తీసుకున్నట్లు వెల్లడించారు. ఇప్పటికే నిందితులపై కేసు నమోదు చేసి, రిమాండ్‌కు తరలించినట్లు ఛార్జిషీట్‌లో తెలిపారు. రేవ్ పార్టీ నిర్వహణలో హేమ కీలకంగా వ్యవహరించినట్లు గతంలోనే పోలీసులు తెలిపారు.

# ఎస్సీ వర్గీకరణ.. ఏపీలో అలా.. తెలంగాణలో ఇలా.. !



న్యూఢిల్లీ,ఇటీవల సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పునకు అనుకూలంగా ఎస్సీ వర్గీకరణ చేయాల్సిన అవసరం సమయం రెండూ రాష్ట్రాలకు ఏర్పడ్డాయి. ఈ విషయంలో రాష్ట్రాలకు స్వేచ్ఛను ఇస్తూ.. సుప్రీంకోర్టు నిర్ణయించిన విషయం తెలిసిందే. అయితే.. ఎవరినీ నొప్పించకుండా జాగ్రత్తగా నిర్ణయాలు తీసుకోవాలని మాత్రం తేల్చి చెప్పింది. అన్ని వర్గాల ను ప్రాధాన్య అంశంగా తీసుకుని.. వర్గీకరణ చేయాల్సి ఉందని పేర్కొంది. ఇదేసమయంలో రాజకీయ జోక్యానికి తావు ఉండరాదని కూడా స్పష్టం చేసింది.ఇదేసమయంలో తేడావస్తే.. తాము జోక్యం చేసుకుంటామని కూడా సుప్రీంకోర్టు తేల్చి చెప్పింది. ఈ నేపథ్యంలో ఏపీ ప్రభుత్వం దీనిపై అధ్యయనం చేస్తోంది. ఎలా వర్గీకరించాలన్న విషయం పై ఏపీ సీఎం చంద్రబాబు ఒక నిర్ణయానికి వచ్చారు. జిల్లాలను యూనిట్‌గా తీసుకుని ఏపీలో వర్గీకరణ చేయాలని భావిస్తున్నారు. దీనికి కారణం.. కొన్ని కొన్ని జిల్లాల్లో మాల సామాజిక వర్గం ఎక్కువగా ఉంది. మరికొన్ని చోట్ల మాదిగలు ఎక్కువగా ఉన్నారు. దీంతో వారిలో ఎవరికీ ఇబ్బందులు లేకుండా.. వ్యవహరించాలన్న ఉద్దేశంతో ఈ నిర్ణయం తీసుకున్నారు.అయితే.. ఇప్పుడు తెలంగాణ విషయానికి వస్తే.. సీఎం రేవంత్ రెడ్డి మరో నిర్ణయం తీసుకున్నారు. రాష్ట్రాన్ని యూనిట్‌గా తీసుకుని వర్గీకరణ చేయాలని భావిస్తున్నారు. తెలంగాణలో మాదిగ సమాజం ఎక్కువగా ఉన్నందున.. ఎక్కువ మందికి మేలు చేయాలన్న సంకల్పం ఉండి ఉంటుంది. ఈ నేపథ్యంలో తాజాగా సీఎం రేవంత్‌రెడ్డి కమిటీని ఏర్పాటు చేశారు. దీనికి మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి నేతృత్వం వహించనున్నారు. మొత్తం ఆరుగురితో కమిటీని ఏర్పాటు చేశారు.ఈ ఆరుగురిలో దామోదర రాజనరసింహ(ఎస్సీ), దుద్దిళ్ల శ్రీధర్‌బాబు(ఓసీ), పొన్నం ప్రభాకర్(బీసీ), సీతక్క(ఎస్టీ), మల్లు రవి(ఎంపీ-ఎస్సీ)లు ఉన్నారు. వీరు అధ్యయనం చేసి.. ఎస్సీ వర్గీకరణకు సంబంధించిన నివేదికను రూపొందిస్తారు. దీనిని అసెంబ్లీలో పెట్టి ఆమోదించిన తర్వాత.. వర్గీకరణకు శ్రీకారం చుడతారు. అయితే.. అభ్యంతరాలు.. సూచనలు అనేవి ఈ కమిటీకే చెప్పాల్సి ఉంటుంది. అదేసమయంలో ఈ కమిటీ ఎస్సీ సంఘాల నాయకులతో సమావేశాలు నిర్వహించి.. వారి అభిప్రాయాలను తెలుసుకుంటుంది.

# బీఆర్ఎస్ నేతల అరెస్ట్..గృహ నిర్భంధంలో పలువురు ఎమ్మెల్యేలు

హైదరాబాద్ : చేతి గాయంతో బాధపడుతున్న మాజీ మంత్రి హరీష్ రావును పరామర్శించేందుకు వచ్చిన మాజీ మంత్రి, ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డిని, మాజీ ఎంపీ మాలోతు కవితను అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్ కు తరలించారు పోలీసులు. కాగా, ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ ఇంట్లో భేటీ అవుతామని మేడ్చల్ జిల్లా నేతలు పిలుపునిచ్చిన నేపథ్యంలో పోలీసులు మాజీ మంత్రి, బీఆర్ఎస్ సీనియర్ నేత హరీశ్‌రావు ఇంటి వద్ద భారీగా మోహరించారు. కోకాపేటలోని ఇంట్లోనే హరీశ్‌రావును హౌస్ అరెస్ట్ చేశారు. హరీశ్‌రావు ఇంటి వద్ద బారికేడ్లు ఏర్పాటు చేసి కట్టుదిట్టమైన బందోబస్తు ఏర్పాటు చేశారు. ఇటు హరీశ్‌రావు బయటికి వెళ్లకుండా అటు ఇంట్లోకి ఎవరూ రాకుండా పోలీసులు అడ్డుకుంటున్నారు. బీఆర్ఎస్ మహిళా నేతలు సునీతా లక్ష్మారెడ్డి, మాలోత్ కవితను హరీశ్‌రావు నివాసంలోకి వెళ్లకుండా పోలీసులు అడ్డుకున్నారు. అనంతరం వారిని అరెస్ట్ చేశారు..ఇక తలసాని శ్రీనివాస్ యాదవ్ , చామకూర మల్లారెడ్డితో ఇతర బిఆర్ఎస్ నేతలను హౌజ్ అరెస్ట్ చేశారు పోలీసులు ..మాజీమంత్రి, సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ హౌస్ అరెస్ట్ చేయడమే కాకుండా వెస్ట్ మారేడ్ పల్లి లోని నివాసం వద్ద పోలీసులు మోహరించారు. తలసాని శ్రీనివాస్ యాదవ్ ను బయటకు వెళ్లకుండా అడ్డుకున్నారు పోలీసులు .తనకు డాక్టర్ వద్ద అపాయింట్ మెంట్ ఉందని పోలీసులకు వివరించినా వినని పోలీసులు..

చామకూర మల్లారెడ్డి హౌస్ అరెస్ట్

శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ ఇంట్లో బీఆర్ఎస్ పార్టీ సమావేశం పిలుపులో భాగంగా ముందస్తుగా మాజీ మంత్రి, మేడ్చల్ ఎమ్మెల్యే మల్లారెడ్డి పోలీసులు హౌజ్ అరెస్ట్ చేశారు%ొ%.చలో గాంధీ ఇల్లు పిలుపు లో భాగంగా బయటకు రాకుండా అడ్డుకున్నారు%ొ%బోయినపల్లి లోని మల్లారెడ్డి టి ముందు పోలీసులు మోహరించారు.బీఆర్ఎస్ ఎమ్మెల్యే అని చెప్పుకుంటున్న గాంధీ ఇంటికి సమావేశం కోసం వెళ్ళటానికి ఆంక్షలు ఎందుకు పెడుతున్నారని,నిర్బంధాలు,ఆంక్షలు బీఆర్ఎస్ పార్టీకి కొత్త కాదని ఈ సందర్భంగా మల్లారెడ్డి గారు పేర్కొన్నారు.ప్రజాస్వామ్య పద్దతిలో శాంతియుత పోరాటాలు చేస్తామని, ప్రజలకు వాస్తవ పరిస్థితులు అర్థం అయ్యాయని అన్నారు.ప్రజా పాలన అంటే నిర్బంధాల అని ప్రశ్నించారు.

సబితా ఇంద్రారెడ్డి హౌస్ అరెస్ట్

శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ ఇంట్లో బీఆర్ఎస్ పార్టీ సమావేశం పిలుపులో భాగంగా పోలీసులు ముందస్తు చర్యలకు ఉపక్రమించారు.



అందులో భాగంగానే మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డిని పోలీసులు హౌజ్ అరెస్ట్ చేశారు%ొ% చలో గాంధీ ఇల్లు పిలుపులో భాగంగా బయటకు రాకుండా అడ్డుకున్నారు.నగరంలోని శ్రీనగర్ కాలనీలో సబితా ఇంద్రారెడ్డి ఇంటి ముందు పోలీసులు మోహరించారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యే అని చెప్పుకుంటున్న గాంధీ ఇంటికి సమావేశం కోసం వెళ్ళటానికి ఆంక్షలు ఎందుకు పెడుతున్నారని, నిర్బంధాలు, ఆంక్షలు బీఆర్ఎస్ పార్టీకి కొత్త కాదని సబితా రెడ్డి పేర్కొన్నారు. ప్రజాస్వామ్య పద్దతిలో శాంతియుత పోరాటాలు చేస్తామని, ప్రజలకు వాస్తవ పరిస్థితులు అర్థమయ్యాయన్నారు. ప్రజా పాలన అంటే నిర్బంధాలా అని ప్రశ్నించారు.

చామకూర మల్లారెడ్డి హౌస్ అరెస్ట్..బోయిన్ పల్లిలోని తన నివాసంలో దిగ్బంధం

రంగారెడ్డి : శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ ఇంట్లో బీఆర్ఎస్ సమావేశం ఏర్పాటు చేస్తామనే హెచ్చరికల నేపథ్యంలో మాజీ మంత్రి చామకూర మల్లారెడ్డిని పోలీసులు గృహ నిర్బందం చేసారు. శుక్రవారం బోయిన్ పల్లిలోని ఆయన నివాసం వద్దకు ఉదయమే పోలీసులు చేరుకొని బయటకు రాకుండా చర్యలు తీసుకున్నారు.శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ ఇంట్లో బీఆర్ఎస్ పార్టీ సమావేశం పిలుపులో భాగంగా ముందస్తుగా పోలీసులు హౌజ్ అరెస్ట్ చేశారు.చలో గాంధీ ఇల్లు పిలుపులో భాగంగా బయటకు రాకుండా అడ్డుకున్నారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యే అని చెప్పుకుంటున్న గాంధీ ఇంటికి సమావేశం కోసం వెళ్ళటానికి ఆంక్షలు ఎందుకు పెడుతున్నారని మల్లారెడ్డి ప్రశ్నించారు.

# మదర్ డెయిరీ 'హస్త' గతం..

యాదాద్రి : ఉమ్మడి నల్గొండ, రంగారెడ్డి జిల్లాల పాల ఉత్పత్తి సహకార సంఘం మదర్ డెయిరీ (నార్ముల్) హస్తగతం చేసుకుంది.. శుక్రవారం ఎన్నికల ఫలితాల్లో ఆరు డైరెక్టర్లకు గాను ఆరు డైరెక్టర్లు కాంగ్రెస్ బలపర్చిన వారే విజయం సాధించారు.కాంగ్రెస్ నుంచి కల్లేపల్లి శ్రీశైలంకు 222, గుడిపాటి మధుసూదన్ రెడ్డికి 229, పుప్పాల నర్సింహులు 181, బత్తుల నరేందర్ రెడ్డి 177, బీఆర్ఎస్ బలపర్చిన అభ్యర్థులకు సందిల భాస్కర్ 104, కొండల్ రెడ్డి కి 110, ఒగ్గు బిక్షపతి కి 71, దొంతిరి సోమిరెడ్డికి 76 ఓట్లు వచ్చాయి.రంగారెడ్డి నుంచి మండలి జంగయ్య యాదవ్, అగ్రలా నర్సింహారెడ్డిలు భారీ మెజారిటీతో గెలుపొందారు. మదర్ డెయిరీ అన్ని విధాలుగా అభివృద్ధి చేసుకుందామని, ప్రభుత్వ మద్దతుతో ముందుకు




సాగుదామని, ఇది రైతుల విజయంగా ప్రభుత్వ విఫ్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య అభివర్ణించారు. బాణాసంచా కాలుస్తూ సంబురాలను జరుపుకున్నారు.

# దేవినేని అవినాష్, జోగి రమేష్‌లకు సుప్రీంలో ఊరట



న్యూఢిల్లీ,సెప్టెంబరు13: టీడీపీ ప్రధాన కార్యాలయంపై దాడి కేసులో దేవినేని అవినాష్, జోగి రమేష్‌లకు సుప్రీంకోర్టు ఊరట కల్పించింది. ఈ కేసులో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నేతలకు ఆంధ్రప్రదేశ్ హైకోర్టు ముందస్తు బెయిల్ ను నిరాకరించడంతో.. సుప్రీంకోర్టును ఆశ్రయించారు వైసీపీ నేత దేవినేని అవినాష్, మాజీ మంత్రి జోగి రమేష్.. వారి పిటిషన్‌పై విచారణ జరిపిన సుప్రీంకోర్టు.. దేవినేని అవినాష్, జోగి రమేష్ లకు రక్షణ కల్పించాలని సూచించింది.. మరోవైపు.. ఈ కేసు విచారణకు దేవినేని అవినాష్, జోగి రమేష్ సహకరించాలని పేర్కొంది.. ఇదే సమయంలో దేవినేని అవినాష్, జోగి రమేష్ తమ పాస్‌పోర్ట్‌ను హ్యాండోవర్ చేయాలని స్పష్టం చేసింది.. అయితే, వైసీపీ నేతల తరఫున సుప్రీంకోర్టులో వాదనలు వినిపించారు కపిల్ సిబాల్.. ఇక, ఏపీ ప్రభుత్వం తరఫున ముకుల్ రోహిత్గి, సిద్దార్థ లూథ్రా తమ వాదనలను సుప్రీంకోర్టులో వినిపించారు.. కాగా, టీడీపీ ఆఫీస్‌పై దాడి కేసులో జోగి రమేష్,దేవినేని అవినాష్‌కు కాస్త ఊరట దక్కినా.. పాస్‌పోర్ట్‌ను హ్యాండోవర్ చేయాలని స్పష్టం చేసింది. దేవినేని అవినాష్, జోగి రమేష్‌తో పాటు లేళ్ల అప్పిరెడ్డి, తలశిల రఘురాంకు మధ్యంతర రక్షణ కల్పించాలని సూచించింది సుప్రీంకోర్టు.. మధ్యంతర రక్షణ కల్పించిన సుప్రీం.. పాస్‌పోర్టు లను 48 గంటల్లో అప్పగించాలని సూచించింది..నలుగురు విచారణకు పూర్తిగా సహకరించాలని పేర్కొంది..ఇక, కేసు తదుపరి విచారణ నవంబర్ 4వ తేదీకి వాయిదా వేసింది.. ముందస్తు బెయిల్‌పై నవంబర్ 4న తేల్చనుంది సుప్రీం కోర్టు.. కానీ, అప్పటి వరకు అరెస్ట్ నుంచి మధ్యంతర రక్షణ కల్పిస్తూ ఆదేశాలు జారీ చేసింది..వైకాపా నేతలు జోగి రమేశ్, దేవినేని అవినాశ్‌కు సుప్రీంకోర్టులో ఎదురుదెబ్బ తగిలింది.24 గంటల్లో దర్యాప్తు అధికారులకు పాస్‌పోర్టులు అందించాలని సర్వోన్నత న్యాయస్థానం ఆదేశించింది. తెదేపా కేంద్ర కార్యాలయం,చంద్రబాబు ఇంటిపై దాడి కేసులో జోగి రమేశ్,దేవినేని అవినాశ్‌కు నిందితులుగా ఉన్నారు.ముందస్తు బెయిల్ కోసం వారు దాఖలు చేసిన పిటిషన్‌పై సుప్రీంకోర్టులో విచారణ జరిగింది.పాస్‌పోర్టులు అప్పగించాలని.. దర్యాప్తునకు పూర్తిస్థాయిలో సహకరించాలని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. దర్యాప్తు అధికారులు ఎప్పుడు పిలిస్తే అప్పుడు విచారణకు హాజరుకావాలని ఆదేశించింది.సాంకేతిక కారణాలతో ఇవాళ పూర్తిస్థాయిలో విచారణ చేపట్టలేక పోతున్నామని ధర్మాసనం తెలిపింది.దర్యాప్తునకు సహకరించకపోతే రక్షణ ఉండదని జస్టిస్ సుధాన్షు దులియా,జస్టిస్ అమానుల్లా ధర్మాసనం స్పష్టం చేసింది.

# సీఎం కేజ్రీవాల్‌కు బెయిల్...



న్యూఢిల్లీ: ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్‌కు భారీ ఊరట లభించింది. ఢిల్లీ మద్యం కుంభకోణం కేసులో ఎట్టకేలకు ఆయనకు బెయిల్ దక్కింది. ఇద్దరు జడ్జిలతో కూడిన సుప్రీంకోర్టు బెంచ్ శుక్రవారం ఈ మేరకు కీలక ఆదేశాలు జారీ చేసింది. దీంతో దాదాపు ఐదున్నర నెలల తర్వాత ఆయన తిహాడ్ జైలు నుంచి విడుదల కాబోతున్నారు.కోర్టు పలు షరతులను విధించింది. రూ.10 లక్షలు పూచీకత్తుతో పాటు ఇద్దరు సెక్యూరిటీ సంతకాలు చేయాలని స్పష్టం చేసింది. ట్రయల్ కోర్టుకు విచారణ హాజరుకావాలని తెలిపింది. సాక్ష్యాలను టాంపర్ చేయకూడదని షరతులు విధించింది.లెఫ్టినెంట్ గవర్నర్ వీకే సక్సేనా అనుమతి లేకుండా ముఖ్యమంత్రి కార్యాలయానికి లేదా ఢిల్లీ సెక్రటేరియట్‌కు వెళ్లకూడదని కోర్టు నిబంధన విధించింది. అంతేకాదు గవర్నర్ అనుమతి లేకుండా ప్రభుత్వ ఫైళ్లపై సంతకం కూడా చేయకూడదని షరతులు విధించింది. ఇక ఈ కేసుపై ఎలాంటి ప్రకటనలు చేయకూడదని, సాక్షులతో మాట్లాడకూడదని క్లారిటీ ఇచ్చింది.

జస్టిస్ భుయాన్ కీలక వ్యాఖ్యలు

కేజ్రీవాల్ అరెస్టు అక్రమం కాదని ఈ సందర్భంగా సుప్రీంకోర్టు వ్యాఖ్యానించింది. అయితే న్యాయప్రక్రియలో సుదీర్ఘ కారాగారవాసం అంటే స్వేచ్ఛను హరించడమేనని బెయిల్ ఇచ్చిన బెంచ్‌లో ఉన్న న్యాయమూర్తి జస్టిస్ భుయాన్ అన్నారు. "అరెస్టు చేసిన సమయం అనేక ప్రశ్నలు, సందేహాలను లేవనెత్తుతోంది. బెయిల్ పొందిన కేజ్రీవాల్‌ను నిరాశపర్చడం కోసమే అరెస్టు చేసినట్టుగా అనిపించింది" అని ఆయన పేర్కొన్నారు.జస్టిస్ ఉజ్జల్ భుయాన్, జస్టిస్ సూర్యకాంత్‌లతో కూడిన ద్విసభ్య ధర్మాసనం బెయిల్ మంజూరు చేసింది. అరెస్ట్ చేయడం తప్పేమీ కాదని చెబుతూనే ఈ బెయిల్ ఇచ్చింది. కాగా ఢిల్లీ మద్యం కుంభకోణం కేసులో ఈడీ కేసులో బెయిల్ దక్కడంతో సీబీఐ కేసులోనూ బెయిల్ ఇవ్వాలంటూ సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేసుకున్నారు.కాగా ఢిల్లీ మద్యం కుంభకోణం కేసులో విచారణ అనంతరం జూన్ నెలలో ఆయనను సీబీఐ అరెస్ట్ చేసింది. ఈడీ కేసులో ఇప్పటికే ఆయన బెయిల్ పొందారు. దీంతో ఆయన జైలు నుంచి విడుదల కానున్నారు. దాదాపు ఆరు నెలల జైలు శిక్ష ఆయన బయటకు రానుండడంతో ఆప్ నేతలు, పార్టీ శ్రేణులు హర్షం వ్యక్తం చేస్తున్నాయి.

# కౌశిక్ రెడ్డిని సస్పెండ్ చేయండి...

హైదరాబాద్: బీఆర్ఎస్ ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డిపై కాంగ్రెస్ మహిళా విభాగం నేతలు అసెంబ్లీ స్పీకర్‌కు ఫిర్యాదు చేశారు. మహిళలను కించపరిచేలా కౌశిక్ రెడ్డి ప్రవర్తించారని, తమ ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ క్రమంలోనే శుక్రవారం స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌ను కలిసి ఫిర్యాదు పత్రాన్ని అందించారు. కౌశిక్ రెడ్డిపై చర్యలు తీసుకోవాలని,వెంటనే సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం కాంగ్రెస్ మహిళా నేతలు మాట్లాడుతూ..కౌశిక్ రెడ్డిని వెంటనే డిస్‌క్వాలిఫై చేయకుంటే సమాజంలో మహిళలకు మరింత అవమానం జరిగే ప్రమాదం ఉంటుందని తెలిపారు.బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్ పార్టీలోకి వెళ్లిన ఎమ్మెల్యేలు చీర కట్టుకొని, గాజులు తొడుక్కోవాలంటూ బుధవారం బీఆర్ఎస్ ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు తీవ్ర దుమారం రేపిన విషయం తెలిసిందే.దీంతో అదే రోజున ఆయన వ్యాఖ్యలపై స్పందించిన కాంగ్రెస్ మహిళా నేత,మహిళా కార్పొరేషన్ చైర్మన్ బండ్రు శోభారాణి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.'ఆడవాళ్లను కించపరిచేలా మాట్లాడిన కౌశిక్ రెడ్డికి



ఒకటి చూపించాలనుకుంటున్నాం' అంటూ చెప్పు తీసి చూపించారు.'కౌశిక్ రెడ్డి ఒళ్లు దగ్గర పెట్టుకొని మాట్లాడు ఇంకోసారి అలా మాట్లాడితే ఈ చెప్పుతోనే దెబ్బలు తినాల్సి వస్తుంది' అంటూ వార్నింగ్ కూడా ఇచ్చారు.

# ఆ హాస్టల్‌లో హిడెన్ కెమెరాలు దాగి ఉన్నాయి..

అమరావతి, గుడ్లవల్లేరు ఇంజనీరింగ్ కాలేజీలోని హిడెన్ కెమెరాల వ్యవహారంపై ఏపీ మహిళా కమిషన్ చైర్‌పర్సన్ గజ్జల వెంకటలక్ష్మీ సంచలన వ్యాఖ్యలు చేశారు. ఆ కాలేజీ హాస్టల్‌లో నూటికి నూరు శాతం హిడెన్ కెమెరాల అంశం దాగి ఉందని గజ్జల వెంకటలక్ష్మి వ్యాఖ్యానించారు.కడపలో శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. రెండు షవర్లను చీకట్లో పోలీసులు ఎత్తుకెళ్లడంపై తమకు అనుమానాలు ఉన్నాయని అన్నారు. కాలేజీ హాస్టల్‌లో హిడెన్ కెమెరాలు పెట్టారని ఆందోళన వ్యక్తం చేసిన విద్యార్థినులను ప్రిన్సిపల్ బెదిరించడం, తెల్లారేసరికి పరిస్థితులు మారతాయని అనడం అనుమానాలకు తావిస్తున్నాయని గజ్జల వెంకటలక్ష్మి తెలిపారు.గుడ్లవల్లేరు కాలేజీ హాస్టల్ వాష్‌రూంల్లో హిడెన్ కెమెరాలు పెట్టి 300 మందికి పైగా అమ్మాయిల వీడియోలు చిత్రీకరించారనే విషయం ఇటీవల సంచలనంగా మారింది. దీనిపై కాలేజీ విద్యార్థినులు పెద్ద ఎత్తున ఆందోళన చేపట్టారు. దీంతో రంగంలోకి దిగిన పోలీసులు వేగంగా దర్యాప్తు చేశారు. కాలేజీ హాస్టల్‌లో అణువణువునా చెక్ చేవారు. అలాగే అనుమానిత విద్యార్థుల మొబైల్స్, ల్యాప్‌టాప్‌లు, ఇతర గ్యాడ్జెట్లను స్వాధీనం చేసుకున్నారు. సీఎం చంద్రబాబు ఆదేశాల మేరకు ఏపీలో తొలిసారిగా కంప్యూటర్ ఎమర్జెన్సీ రెస్పాన్స్ టీమ్



సేవలను కూడా వినియోగించి కేసు విచారణ చేశారు. చివరకు ఎలాంటి హిడెన్ కెమెరాలు, అనుమానిత వీడియోలు దొరకలేదని అధికారులు స్పష్టం చేశారు. ప్రభుత్వ పెద్దలు కూడా ఇదే విషయాన్ని చెప్పారు. కానీ వాళ్ల మాటలకు విరుద్ధంగా ఇప్పుడు మహిళా కమిషన్ చైర్‌పర్సన్ చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు సంచలనం రేపుతున్నాయి.

## సంపాదకీయం

**శనివారం 14-09-2024**

# కమీషన్లతో పనయ్యేనా..?


కమీషన్లతో పని చేస్తుందా?'మా ఇంటికొస్తే ఏం తెస్తారు..? మీ ఇంటికొస్తే ఏమి చేస్తారు..?' అన్నట్టుంది కేంద్ర ప్రభుత్వ తీరు. రాష్ట్రంలో ప్రవేశపెట్టిన పదహారో ఆర్థిక సంఘం అదే కోవలో వ్యవహరించింది. అప్పుల భారం మోయలేక పోతున్నాం.. వడ్డీలు కట్టలేక సచ్చిపోతున్నాం.. ఆదుకోండి మహాప్రభో అని రాష్ట్ర ప్రభుత్వం వేడుకుంటే.. ఠాఠ్... అలా కుదరదంటే కుదరదు, కచ్చితంగా నియమ నిబంధనల ప్రకారం నిధులు మంజూరు, తలసరి ఆదాయం, జనాభా ప్రాతిపదికన నిధుల కేటాయింపులపై మరీ కేంద్రానికి చేస్తామంటూ బల్లగుద్ది సంఘం ఆర్థిక చైర్మన్ పనగారియా. అంతకు మించి ఆయన ఏం చెప్పగలరు పాపం%ॐ% విధానపరమైన నిర్ణయాలన్నీ కేంద్ర ప్రభుత్వం తీసుకుని, ఆ తర్వాత ఏదో నామ్‌కే వాస్తేగా కమీషన్ల పర్యటనల కోసం పురమాయిస్తున్న తరుణంలో పనగారియా స్థానంలో ఎవరున్నా చేసేదేమీ లేదు.రెండు రోజులపాటు హైదరాబాద్‌లో భేటీల మీద భేటీలు నిర్వహించిన పనగారియా బృందం%ॐ% సెస్‌లు, సర్‌ఛార్జీలకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం ప్రతిపాదించిన అనేకాంశాలపై చేతులెత్తేసింది. వాస్తవానికి పన్నులకు కాలపరిమితి అనేదేమీ ఉండదు. ఆ రూపంలో సమకూరిన సొమ్మును ప్రభు త్వాలు తమ అవసరాలకు అనుగుణంగా వాడుకోవచ్చు. కానీ సెస్, సర్‌ఛార్జీల ఉద్దేశం అది కాదు. నిర్ణీత కాల వ్యవధిలో, నిర్దిష్టమైన అంశం కోసం వాటిని విధించి, ఆ తర్వాత ఎత్తేయాలి. ప్రకృతి విపత్తులు, కరువు కాటకాలు సంభవించినప్పుడు ఆయా ప్రత్యేక సందర్భాల కోసం వాటిని వసూలు చేసి, విధిగా వాటి కోసమే వాడాలి. కానీ మన మోడీ సర్కారుకు మాత్రం సెస్‌లు, సర్‌ఛార్జీలు వాడేందుకు ఎలాంటి సందర్భం అక్కర్లేదు, నిర్దిష్ట కాలపరిమితి కూడా అవసరం లేకపోవటాన్నిబట్టి అది ప్రజలను ఏ విధంగా పీడిస్తోందో, రాష్ట్రాలకు వాటాలివ్వకుండా ఎలా తిప్పలు పెడుతుందో అర్థం చేసుకోవచ్చు. 2014 నుంచి ఇప్పటి వరకు సెస్‌లు, సర్‌ఛార్జీల రూపంలో రూ.20 లక్షల కోట్లను కేంద్రం వసూలు చేసినట్టు ప్రాథమిక అంచనా. ఈ స్థలాన్ని గుండుగుత్తగా కేంద్రం వాడుకోవటం, రాష్ట్రాలకు ఒక్కపైసా విదల్చక పోవటం దాని ఆర్థిక నియంతృత్వానికి నిదర్శనం. మరోవైపు గత మూడు నాలుగు దశాబ్దాలుగా కుటుంబ నియంత్రణ పద్ధతులను బుద్ధిగా పాటిస్తున్న దక్షిణాది రాష్ట్రాలకు నిధులు, కేంద్ర పన్నుల్లో వాటాలు, ఆర్థిక సాయం, గ్రాంట్లలో కోతలు పెట్టడం మోడీ సర్కారుకే చెల్లింది. అదేమంటే... 'జనాభా ప్రాతిపదికన నిధులిస్తున్నాం...' అని కేంద్రం బుకాయించటం దక్షిణాదిలోని ఇతర రాష్ట్రాలతో పాటు తెలంగాణకు నిజంగా ఆశనిపాతమే. 'జనాభా తక్కువగా ఉన్న దక్షిణాది రాష్ట్రాలకు తక్కువ నిధులు, ఉత్తర ప్రదేశ్, బీహార్, మధ్యప్రదేశ్, మహా రాష్ట్ర లాంటి రాష్ట్రాలకు ఎక్కువ నిధులు...' అని చెప్పటం ఏ న్యాయ సూత్రమో కేంద్ర ప్రభుత్వ పెద్దలే చెప్పాలి. అంటే కు.ని.ఆపరేషన్లను విజయవంతంగా చేసి, కేంద్రం చెప్పినట్టు జనాభాను నియంత్రిం చటం దక్షిణాది రాష్ట్రాలకు వరమా?శాపమా? అర్థంగాని పరిస్థితి. ఈ రకంగా చూస్తే ఉత్తరాది రాష్ట్ర లకు ఏటేటా నిధులు పెరుగుతూ పోతుంటే, దక్షిణాదికి నానాటికీ తగ్గిపోవటం విస్తుగొలిపే అంశం.వీటితో సంబంధం లేకుండా ఏ రాష్ట్రానికి ఆ రాష్ట్రానికి ఇవ్వాల్సిన నిధులను ఎగ్గొట్టడం కేంద్రానికి పరిపాటిగా మారింది. రాష్ట్ర విభజన చట్టం ప్రకారం... తెలంగాణకు పీఎంఏవై కింద రూ.1,200 కోట్లు, అదనపు లెవీ బియ్యాన్ని సేకరించినందుకు రూ.1,500 కోట్లు, జాతీయ ఆరోగ్యమిషన్ కింద రూ.323 కోట్లు, ఇవిగాక మిగిలిన వివిధ అంశాల కింద మరో రూ.2,200 కోట్లు రావాలని రేవంత్ సర్కార్ చెబుతోంది. వీటిపై మోడీ ప్రభుత్వం నోరు మెదపకపోవటం తెలంగాణ పట్ల దానికున్న చిత్తశుద్ధికి నిదర్శనం.ఇలాంటి అంశాలన్నింటిపై ముఖ్యమంత్రి రేవంత్, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మొరపెట్టుకున్నా ఆర్థిక సంఘం మనసు కరగలేదు. వీటికి సంబంధించిన ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి, ఇతర అంకెలు, సంఖ్యలు, ఉనికితో సహా పవర్ పాయింట్ ప్రజం టేషన్ ఇచ్చారు.. 'మా దగ్గర ఎలాంటి పవర్' లేవంటూ పనగారియా పరోక్షంగా చెప్పారు. అందుకోసం కేంద్రం తనంతట తానుగా ఇస్తే తప్ప ఎలాంటి ఆర్థిక సాయాలు, వెసులుబాట్లు ఉండబోవు, ఆ రకంగా తాము పరీక్షలు చేయలేమంటూ తేల్చేశారు. కమీషన్లతో పని కానప్పుడు తెలంగాణతోపాటు ఇతర రాష్ట్రాల కేంద్రంపై కార్యాచరణ ప్రకటించటమే ఉత్తమ మార్గం. వామపక్షాల ఏలుబడిలో ఉన్న కేరళ ఇప్పుడు చేస్తున్నదదే.

# మణిపూర్ మంటలు చల్లారేదెప్పుడు?




న్యూఢిల్లీ,మణిపూర్ మారణహోమాన్ని తగ్గించే మార్గం ఏదీ లేదా? ఇన్నాళు గడిచినా పరిస్థితి ఇంకా నివురుగప్పిన నిప్పులాగే ఎందుకు ఉంది? కేంద్ర ప్రభుత్వం మధ్యవర్తిత్వంతో పరిస్థితి చక్కబడుతుందా? కుకీ, మెయితీ తెగల మధ్య సంధి కుదిర్చే మార్గమేంటి? ఇప్పుడు ఇవే చర్చనీయాంశమవుతున్నాయి. ఇప్పటికే ఘర్షణల్లో వందల మంది చనిపోయారు. వేల సంఖ్యలో నిరాశ్రయులయ్యారు. ఇంకా ఈ మారణహోమం కొనసాగాల్సిందేనా అన్న ప్రశ్నలు వినిపిస్తున్నాయి.గతేడాది మే నుంచి కుకీలకు మెయితీలకు మధ్య ఘర్షణలు జరుగుతున్నాయి. మెయితీలు తమను షెడ్యూల్డ్ ట్రైబ్స్‌గా ప్రభుత్వం గుర్తిస్తూ ఉత్తర్వులివ్వాలని డిమాండ్ చేస్తుండగా.. కుకీలు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. మెయితీల దగ్గరే అధికారం మొత్తం ఉందని కుకీల భద్రతకు ప్రత్యేక ప్రతిపత్తి కల్పించాలని కుకీ తెగ డిమాండ్ చేస్తోంది. దీంతో గత 16 నెలలుగా మణిపూర్‌లో హింసాత్మక వాతావరణం నెలకొని ఉండగా.. కొద్ది నెలలుగా పరిస్థితి అదుపులో ఉంది. ఐతే ఇటీవలే డ్రోన్ బాంబు ఎటాక్ తర్వాత పరిస్థితి ఒక్కసారిగా మారిపోయింది. ఆ ఘటనలో ఇద్దరు చనిపోయారు. ఆ దాడికి పాల్పడిన వాళ్లు కుకీలుగా మెయితీలు ఆరోపిస్తున్నారు. తమ పని కాదని కుకీలు అంటున్నారు. అంటే ఈ రెండు తెగల అంతర్యుద్ధాన్ని యాంటీ సోషల్ ఎలిమెంట్స్ క్యాష్ చేసుకుంటున్నాయా అన్న డౌట్లు పెరుగుతున్నాయి. ఎందుకంటే రాకెట్ లాంఛర్లను స్వాధీనం చేసుకున్న భద్రతా దళాలు అవి ఎక్కడి నుంచి వచ్చాయి.. ఎవరు ఇచ్చారు.. ఎవరు ప్రయోగించారు వంటి విషయాలపై ఎంక్వైరీ చేస్తున్నారు.కుకీలు, మెయితీల మధ్య జరిగిన ఘర్షణల్లో ఇప్పటిదాకా 225 మంది మరణించగా.. వందల మంది గాయపడ్డారు. వేల మంది నిరాశ్రయులయ్యారు. కొండ %-% మైదాన ప్రాంతాలుగా ప్రజలు అక్కడ విడిపోయారు. ప్రస్తుతం పరిస్థితులను అదుపులోకి తెచ్చేందుకు మణిపూర్ సీఎం చాలా రకాల ప్రయత్నాలను ముమ్మరం చేశారు. శాంతిభద్రతలను కాపాడేందుకు రాష్ట్ర ప్రభుత్వానికి కేంద్రం తగిన అధికారాలివ్వాలని కోరారు. అలాగే కేంద్రం, మణిపూర్ ప్రభుత్వంతో మిలిటెంట్ సంస్థల మధ్య జరిగిన సస్పెన్షన్ ఆఫ్ ఆపరేషన్స్ ఒప్పందాన్ని కూడా రద్దు చేయాలని సీఎం కోరారంటున్నారు. సస్పెన్షన్ ఆఫ్ ఆపరేషన్స్ 25 మిలిటెంట్ గ్రూపులతో 2008లో ఒప్పందం కుదిరింది. ఈశాన్య రాష్ట్రాలు ఇప్పుడు మిలిటెన్సీకి అవకాశం ఇవ్వొద్దన్న సూచనలు వస్తున్నాయి. పొరుగున ఉన్న మయన్మార్‌లో ఇదే తరహా ఉద్రిక్తతలు చోటు చేసుకుంటున్నాయి.లో మళ్లీ అల్లర్లు చెలరేగడంతో కేంద్ర ప్రభుత్వంపై కాంగ్రెస్ మండిపడుతోంది. ప్రధాని మోడీ ప్రపంచమంతటా పర్యటిస్తున్నారు కానీ ఆయనకు మణిపూర్ ?కు రావడానికి మాత్రం టైమ్ లేదా? అని ప్రశ్నిస్తున్నారు. మణిపూర్?లో అల్లర్లు చెలరేగి ఏడాది దాటిందని, కానీ అక్కడ ఇంకా ఉద్రిక్త పరిస్థితులే ఉన్నాయని, మణిపూర్ మండిపోవాలని ప్రధాని కోరుకుంటున్నారంటూ కాంగ్రెస్ నేత జైరాం రమేశ్ ఫైర్ అయ్యారు. ఎక్కడో ఉన్న రష్యా ఉక్రెయిన్ శాంతి ప్రక్రియ కోసం ప్రయత్నాలు చేస్తున్న ప్రధాని.. సొంత దేశంలో ఉన్న మణిపూర్ మంటల్ని ఎందుకు ఆర్పలేకపోతున్నారన్న ప్రశ్నలను సంధిస్తున్నారు.డ్రోన్ల నుంచి పడ్డ బాంబులు.. మణిపూర్ అల్లర్లను మరింత తీవ్రం చేస్తాయనే ఆందోళన వ్యక్తమవుతోంది. పైగా ఇవి మామూలు బాంబులు కాకుండా.. రాకెట్‌ల ద్వారా ప్రయోగించే గ్రెనేడ్లని మణిపూర్ పోలీసులు అంటున్నారు. అయితే ఇది ఒక్కరోజులో బయటపడ్డదేమీ కాదు. ఈ డ్రోన్ల దాడుల గురించి కొద్దిరోజులుగా అనుమానాలు వ్యక్తమవుతూనే ఉన్నాయి. గత నవంబర్ లో ఇంఫాల్ ఎయిర్ పోర్ట్ వద్ద భారీ డ్రోన్ ఒకటి ఎగురుతున్నట్లు గుర్తించారు. దీని కోసం ఏకంగా రాఫెల్ ఫైటర్‌జెట్‌నే రంగంలోకి దించారప్పుడు. అటు డ్రోన్ల తయారీకి అవసరమైన పరికరాలతో ప్రయాణిస్తున్న ఓ వ్యక్తిని అసోం స్పెషల్ టాస్క్‌ఫోర్స్ పోలీసులు అరెస్టు చేశారు. అది జరిగిన కొద్దిరోజులకే హై ఎండ్ డ్రోన్ బ్యాటరీలతో మణిపూర్‌లో ఎంటర్ అవుతున్న మరో వ్యక్తిని పోలీసులు పట్టుకున్నారు.మణిపూర్ పక్కనే ఉండే మయన్మార్ లోనూ ఇలాంటి డ్రోన్లే చక్కర్లు కొడుతున్నాయి. అక్కడి సైనిక పాలకులకు వ్యతిరేకంగా చిన్న రాష్ట్రంలో ఆందోళన కారులు డ్రోన్ల ద్వారా బాంబు దాడులు చేస్తున్నారు. ఆ చిన్ ఆందోళనకారులతో మణిపూర్ మిలిటెంట్లకు సన్నిహిత సంబంధాలున్నాయనే ఆరోపణలున్నాయి. ఇప్పుడు ఈ అంతర్యుద్ధం మరో లెవెల్ కు వెళ్లకుండా ఆదిలోనే అడ్డుకట్ట వేయడం కీలకంగా మారింది. కేంద్ర ప్రభుత్వానికి తాజాగా మణిపూర్ ఎంపీ లేఖ కూడా రాశారు. తమకు శాంతి వాతావరణం కావాలని, వెంటనే చర్యలు చేపట్టాలంటున్నారు. ఇప్పుడు రంగంలోకి దిగాల్సింది కేంద్రమే. అయితే అది అణచివేతల ద్వారా కాకుండా శాంతియుత చర్చల ద్వారా సమస్యకు పరిష్కారం కనుక్కోవాల్సి ఉంది.

# కబ్జాల్లో ఘనుడు.. ఈ మాజీ ఐపీఎస్..!!



హైదరాబాద్, గతంలో ఆయనో ఐపీఎస్ అధికారి. ఎవరైనా తప్పుచేస్తే దండించే హోదాలో ఉన్నాడు. కానీ, ఆయనే తప్పుడు మార్గాన్ని ఎంచుకున్నాడు. లిటిగేషన్, ప్రభుత్వ భూములపై వందల కోట్ల రూపాయలు వెనకేసుకున్నాడు. తొండ ముదిరి ఊసరవెల్లి అయినట్టు, ఎడాపెడా సంపాదించి పెద్ద రాజకీయ నాయకుడు కావాలని తెగ ఉబలాటపడ్డాడు. ఎంపీగా పోటీ చేసి ఓటమి పాలయ్యాడు. కానీ, తన బినామీని, ఒకప్పటి డ్రైవర్‌ని ఎమ్మెల్యేగా గెలిపించుకుని అనుకున్నది సాధిస్తున్నాడు. ఆ మాజీ పోలీస్ ఆఫీసర్ ఎవరో కాదు మాంద్ర శివానందరెడ్డి. లంచాలతో చట్టాన్ని చుట్టంగా చేసుకుని ఈయన సాగించిన లీలలు అన్నీ ఇన్నీ కావు. పోలీస్‌గా ఉంటూనే రియల్ ఎస్టేట్ దందా సాగించిన శివానందరెడ్డి దందాలపై కొత్తగా చర్చ జరుగుతోంది.

### కుడి కుంటను దారి మళ్లించి విల్లాల నిర్మాణం

వెసెల్లా మెడోస్ అనే రియల్ సంస్థ శివానందరెడ్డి కనుసన్నల్లోనే పని చేస్తుంది. కొండాపూర్ పరిధిలో ఉన్న కుడి కుంట పక్కనే సైబర్ మెడోస్ పేరుతో ప్రాజెక్ట్ చేసింది. నిజానికి కుడి కుంట విస్తీర్ణం 8 ఎకరాలు. సర్వే నెంబర్ 187, 188, 189లో ఇది ఉంది. అయితే, సర్వే నెంబర్ 188లోని ఎకరం 39 గుంటల భూమిని కబ్జా చేశారని, 2012, 2013లోనే అధికారుల రిపోర్టులు చెబుతున్నాయి. కుంటకు రెండు వైపులా రోడ్డు వేశారు. మత్తడి నుంచి నీళ్లు వెళ్లకుండా అడ్డుకున్నారు. పైపులు వేసి వరదలకు కారణం అయ్యారు. 10 ఫీట్ల బండ్‌ని 40 ఫీట్లుగా మార్చుకుని డ్రైనేజీ పైపులు వేసుకుని రోడ్డుగా వాడుకున్నారు. కుడి కుంటలోకి నీళ్లు రాకుండా, వెళ్లకుండా అన్ని ప్రయత్నాలూ చేశారు. సర్వే నెంబర్ 189లో మరో ఎకరం 33 గుంటల చెరువు భూమి సైబర్ మెడోస్‌లో ఉంది. అలాగే, రోడ్లకు ఇంకో 38 గుంటలు, కుంట, బఫర్ జోన్ కలిపి 5 ఎకరాల వరకు కబ్జా అయినట్టు ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ ఫిర్యాదు చేయగా, అప్పటి జాయింట్ కలెక్టర్ 2013 జనవరి 31న సర్వే రిపోర్టు ప్రభుత్వానికి సమర్పించారు. చుట్టూ కాంపౌండ్ వాల్ నిర్మించుకుని ఇష్టారాజ్యంగా సాగిన ఈ వ్యవహారం అంతా బట్టబయలు అయ్యింది. కాకపోతే, హైకోర్టుకు వెళ్లి పట్టా భూమి అంటూ కూల్చకుండా స్టే తెచ్చుకున్నారు. దీంతోపాటు హెచ్ఎండీఏ లేక్స్‌లో పొందుపర్చారు. 8 ఎకరాల చెరువుగా ఐడీ నెంబర్ 3742గా ఉంచారు. ఓఆర్సీతో కుంటను లేకుండా చేసే ప్రయత్నం చేసినా, మరోవైపు నీటిని మళ్లించి తమ భూములను, విల్లాలను కాపాడుకున్నారు. కానీ, ఇప్పటికీ వరదలు వస్తే, మత్తడి నుంచి ఫ్రీగా నీళ్లు వెళ్లే పరిస్థితి లేదు. రెండు పైపులు వేసి మళ్లించారు.

### రికార్డుల తారుమారులో స్పెషలిస్ట్

ఉన్నవి లేనట్టు, లేనివి ఉన్నట్టు చేయడంలో శివానందరెడ్డి స్పెషలిస్ట్. పోలీస్ శాఖలో పనిచేసి ఆ శాఖ భూములనే కొట్టేసే ప్రయత్నించిన ఘనుడు. ఏకంగా రూ.10 వేల కోట్ల భూములకు ఎసరు పెట్టాడు. మంచిరేవుల గ్రామంలోని సర్వే నెంబర్ 393 / 1 నుంచి 393 / 20 వరకు 142 ఎకరాల 38 గుంటల భూమిని గ్రేహౌండ్స్ కోసం కేటాయించారు. కానీ, 1961లో ఈ భూములను అసైన్డ్ చేశారని హైకోర్టులో పిటిషన్ దాఖలు చేసి అసైన్డ్ దారులతో రికార్డులు సృష్టించి వారితో అగ్రిమెంట్స్ చేసుకుని లీగల్‌గా కొట్టేయాలనే ప్రయత్నం చేశాడు. హైకోర్టును తప్పుదారి పట్టించి భూములను కొట్టేయాలని చూశాడు. కానీ, సుప్రీంకోర్టు అది ప్రభుత్వ భూమే అని స్పష్టం చేయడంతో చతికిల పడ్డాడు. శివానందరెడ్డి భార్య ఉమాదేవి యూ అండ్ ఏ పేరుతో కంపెనీ ఏర్పాటు చేసి మోసాలకు పాల్పడిందనే ఆరోపణలున్నాయి. టైటిల్ లేకుండానే ప్రీలాంచ్ పేరుతో అమ్మకాలు చేయడంతో, వాళ్ల బంధువే సీసీఎస్‌లో కేసు పెట్టగా, లేని పేపర్స్ సృష్టించి జీపీఏలు చేయించుకున్నారని, 60 మందికి నోటీసులు జారీ చేసి పోలీసులు ఇంకా ఆ కేసులో దర్యాప్తు చేస్తున్నారు.శివానందరెడ్డి అత్యంత విలువైన 26 ఎకరాల బుద్వేల్ అసైన్డ్ భూములను కూడా కొట్టేసే ప్రయత్నం చేశాడు. మొత్తం 281 ఎకరాల ప్రభుత్వ భూమిని 1994లో కొందరికి అసైన్డ్ చేశారు. అనంతరం అమ్ముకోవడంతో ప్రభుత్వం స్వాధీనం చేసుకుంది. హైకోర్టుకు వెళ్లి ఆర్డీవో ఉత్తర్వులను రద్దు చేయించారు. లబ్ధిదారుల నుంచి డెవలప్మెంట్ చేసుకోవాలని ప్రభుత్వానికి వేడుకున్నారు. కానీ, టీజే ప్రకాశ్, కోనేరు గాంధీ, దశరథరామారావుతో పాటు శివానందరెడ్డి కుట్రలు పన్నాడు. పెండింగ్ సమస్యలను పరిష్కరిస్తామని చెప్పి 26 ఎకరాలు అగ్రిమెంట్లు చేయించుకున్నాడు. అసైన్డ్ భూమిని పట్టాగా మారుస్తామని చెప్పి మోసాలకు పాల్పడ్డాడు. దీంతో 4 కేసులు నమోదు చేసిన సీసీఎస్ పోలీసులు దర్యాప్తు కొనసాగిస్తున్నారు.

### వీవీఐపీలకు తాయిలాలు

అధికారులను మచ్చిక చేసుకునేందుకు తారామతి దగ్గర తక్కువ ధరలకే విల్లాలను ఇచ్చేశాడు. ఈ లిస్టులో మాజీ సీఎస్, మాజీ డీజీపీతో పాటు చాలామంది ఐపీఎస్‌లు ఉన్నారు. జీహెచ్ఎంసీలో పనిచేసే ఇంజినీర్లకు సైతం మరో ప్రాంతంలో విల్లాలు ఇప్పించాడు. ఇక్కడ రెండెకరాల దాకా ప్రభుత్వ భూమిని కొట్టేసినట్టు ఆరోపణలు ఉన్నాయి. మాజీ డీజీపీ భార్య ఢిల్లీలో హెల్ప్ చేశారని మరో విల్లా ఇచ్చేశాడు. పోలీసుల దగ్గర ఫైనాన్స్ పేరుతో డబ్బులు తీసుకుని రియల్ ఎస్టేట్ వ్యవహారం సాగించాడు. ఇలా అనేక తాయిలాలతో అన్నింటినీ సెట్ రైట్ చేసుకోవడంలో దిట్టగా మారాడు శివానందరెడ్డి. ఇవే కాకుండా గతంలో నయీంతో సంబంధాలు పెట్టుకుని ఎన్నో దందాలు చేశాడని, కుడి కుంట స్మశానం కూడా కబ్జా చేశాడని ఆరోపణలు ఉన్నాయి. ఒక్క కొండాపూర్ కుడి కుంటే కాదు, ఇంకా ఎన్నో దందాలు సాగించాడు.

# హైదరాబాద్ బ్రాండ్‌కు విఘాతం

హైదరాబాద్,బీఆర్ఎస్ ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి వర్సెస్ ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ మధ్య సవాళ్లు, ప్రతి సవాళ్లతో గ్రేటర్ హైదరాబాద్‌లో ఒక్కసారిగా పొలిటికల్ హీట్ పెరిగిపోయింది. దమ్ముంటే కాస్కో అని ఒకరు అంటే.. తేల్చుకుందాం రా అని ఇంకొకరు అనడంతో ఉద్రిక్తత ఏర్పడింది. ఈ మాటల తూటాలతో ఇద్దరి వ్యక్తుల మధ్య నెలకొన్న ఈ రచ్చ బీఆర్ఎస్ వర్సెస్ కాంగ్రెస్ పార్టీల మధ్య గొడవగా మారిపోయింది. అక్కడితో ఆగని ఇరువురూ.. ఒకరిపై ఒకరు తిట్టిపోసుకున్నారు. కౌశిక్ ఓ బ్రోకర్ అని.. దమ్ముంటే బయటికి రా అంటూ బీఆర్ఎస్ ఎమ్మెల్యే ఇంటికి వెళ్లి మరీ సవాల్ చేశారు గాంధీ. కట్టర్ తెలంగాణ బిడ్డనంటూ కౌశిక్ కౌంటరిచ్చారు. ఈ క్రమంలోనే కౌశిక్ ఇంటిపై కార్యకర్తలు, అనుచరులు టమోటాలు, గుడ్లతో దాడికి తెగబడ్డారు. ఈ వ్యవహారంతో ఒక్కసారిగా ఇది కాస్త ఉద్రిక్తంగా మారింది. ఈ ఉద్రిక్తతల మధ్యే గాంధీని పోలీసులు అరెస్ట్ చేశారు. సరిగ్గా ఈ పరిస్థితుల్లోనే మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్ రావు రంగంలోకి దిగారు. కౌశిక్‌ను పరామర్శించేందుకు ఆయన ఇంటికి హరీశ్ బయల్దేరి వెళ్లారు.' మీ చర్యల వల్ల హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్ పోయింది. మా బీఆర్ఎస్ హయాంలో ఎప్పుడైనా ఇలాంటి దాడులు జరిగాయా? గాంధీపై హత్యాయత్నం కింద కేసు నమోదు చేయాలి. దాడి చేసిన వారిని వెంటనే అరెస్ట్ చేయాలి. దాడిపై సీఎం రేవంత్ రెడ్డి ఏం సమాధానం చెబుతారు?. ప్రజలకు రేవంత్ రెడ్డి ఇచ్చే సందేశం ఏంటన్నారు. ఖమ్మంలో మాపై దాడి చేస్తే ఇప్పటివరకు కేసు నమోదు చేయలేదు.

# ప్రజల కోసం అవసరమైతే రాజీనామా చేస్తా

కోల్‌కతా,పశ్చిమ బెంగాల్ హత్యాచార ఘటనకు వ్యతిరేకంగా నిరసనలు కొనసాగిస్తున్న జూనియర్ వైద్యులకు, రాష్ట్ర ప్రభుత్వానికి మధ్య చర్చల విషయమై ప్రతిష్టంభన కొనసాగుతున్న వేళ సీఎం మమతా బెనర్జీ కీలక వ్యాఖ్యలు చేశారు. ప్రజల ప్రయోజనం కోసం అవసరమైతే తాను రాజీనామా చేసేందుకు కూడా సిద్ధంగా ఉన్నట్లు ప్రకటించారు. ఆర్జీ కర్ ఘటనలో బాధితురాలికి న్యాయం చేయాలని కేంద్రాన్ని డిమాండ్ చేశారు. వైద్యులతో సమావేశం కోసం గురువారం దాదాపు రెండు గంటలపాటు ఎదురుచూశానని, అయినప్పటికీ వారి నుంచి స్పందన లేకుండా పోయిందన్నారు.'ప్రస్తుతం ఈ కేసు కోర్టు పరిధిలో ఉంది. అందువల్ల.. జూనియర్ వైద్యులు డిమాండ్ చేసినట్లు చర్చలను ప్రత్యక్ష ప్రసారం చేయలేం. అయితే.. ఈ భేటీని వీడియో రికార్డింగ్‌కు అనుమతిస్తాం. సుప్రీంకోర్టు అనుమతితో ఆ ఫుటేజీని వైద్యులకు అందజేస్తాం. చర్చలు జరిపేందుకు ఇప్పటికే మూడుసార్లు యత్నించాను. వైద్యులు విధులకు దూరంగా ఉండటంతో ఏడు లక్షల మంది రోగులు ఇబ్బందులు పడుతున్నారు. 27 మంది మృతి చెందారు. ఆందోళన చేస్తున్న జూనియర్ డాక్టర్లపై ఎలాంటి చర్యలు తీసుకోను. పెద్దవాళ్లం కాబట్టి వారిని క్షమిస్తాను' అని మమతా బెనర్జీ చెప్పారు.

# విజయవాడకు వెళ్లిన ఉత్తమ్

అమరావతి,తెలంగాణ రాష్ట్ర మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఆయన సతీమణి, ఎమ్మెల్యే పద్మావతి గురువారం అమరావతి లో ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడును మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వినాయకుడి విగ్రహాన్ని బహుకరించారు. ఏపీ సీఎం చంద్రబాబు నాయుడుతో తెలంగాణ రాష్ట్ర మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సమావేశమయ్యారు. గురువారం విజయవాడకు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వెళ్లారు. ఈ తరుణంలోనే.. ఏపీ సిఎం చంద్రబాబు తో భేటీ అయ్యారు. సీఎం చంద్రబాబు నాయుడుతో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సమావేశం మర్యాద పూర్వకమైనది అని చెబుతున్నారు. కానీ వాస్తవం అది కాదని సమాచారం. తన చిన్న నాటి మిత్రుడిని పరామర్శించేందుకు విజయవాడకు తెలంగాణ రాష్ట్ర మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ..దంపతులు వెళ్లారని సమాచారం . ఈ క్రమంలోనే ఇరువురి పలు అంశాలపై చర్చ జరిగినట్లు సమాచారం. ఇరు రాష్ట్రాల్లో వరద ప్రభావంపై ఇరువురి మధ్య చర్చ జరిగినట్లు తెలిసింది. ఏపీ సీఎం చంద్రబాబు నాయుడుతో తెలంగాణ నీటిపారుదల అంశాలు, , ఇరు రాష్ట్రాల్లో వరద ప్రభావంపై ఇరువురి మధ్య చర్చ జరిగినట్లు తెలిసింది.ఇంకా ఇరు రాష్ట్రాల మధ్య సత్సంబంధాల గురించి చర్చించినట్లు సమాచారం.

# జాతీయ వాదాన్ని అపహాస్యం చేయలేం

న్యూఢిల్లీ,అమెరికా పర్యటనలో భాగంగా కాంగ్రెస్ ఎంపీ, విపక్షనేత రాహుల్ గాంధీ చేసిన వ్యాఖ్యలపై తీవ్ర విమర్శలు వ్యక్తమవుతున్నాయి. తాజాగా ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్‌ఖడ్ పరోక్షంగా రాహుల్‌పై మండిపడ్డారు. ఆయన చేసిన వ్యాఖ్యలను ఖండించారు. రాజ్యాంగ పదవిలో ఉన్న ఓ వ్యక్తి ఇలా ప్రవర్తించడం సరికాదన్నారు. రాజ్యాంగం, జాతీయ ప్రయోజనాల గురించి ఆ వ్యక్తికి కనీస ఆలోచన కూడా లేదు. రాజ్యాంగ పదవిలో ఉన్న వ్యక్తి శత్రువులతో చేతులు కలపడంకన్నా జుగుప్సా కరమైన అంశం మరొకటి ఉండదు. దేశానికి వెలుపల ఉన్న ప్రతి భారతీయుడు ఒక రాయబారిగా ఉండాలి. కానీ, అతడు వ్యవహరించిన తీరు బాధాకరం. దేశ స్వాతంత్ర్య, రక్షణ కోసం ఎంతో మంది ప్రాణాలను త్యాగం చేశారు. ఎందరో మహిళలు తమ భర్త, పిల్లలను కోల్పోయారు. మన జాతీయవాదాన్ని అపహాస్యం చేయలేము. దేశానికి 5 వేల ఏళ్ల నాగరికత ఉందన్న విషయం ఆ వ్యక్తికి అర్థం కావడం లేదని రాహుల్‌ను ఉద్దేశిస్తూ పరోక్షంగా ధన్‌ఖడ్ వ్యాఖ్యానించారు. మహనీయుల కృషి ఫలితంగా పవిత్రమైన రాజ్యాంగం అవతరించింది. కానీ, కొందరు మాత్రం దేశాన్ని విభజించాలనుకుంటున్నారు. ఇది వారి అజ్ఞానాన్ని తెలియజేస్తోందని అంటూ నిప్పులు చెరిగారు. కాగా.. అమెరికా పర్యటనలో ఉన్న రాహుల్ అక్కడ ఆయా సమావేశాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా రిజర్వేషన్లు సహా ఇతర అంశాలపై ఆయన చేసిన వ్యాఖ్యలు వివాదస్పదంగా మారాయి. దీంతో ఆయనపై విమర్శలు వెల్లువెతుతున్నాయి. దేశ వ్యతిరేక ప్రకటనలు చేయడం, దేశాన్ని విచ్ఛిన్నం చేసే శక్తులకు అండగా నిలవడం రాహుల్, కాంగ్రెస్‌కు అలవాటుగా మారిందని కేంద్రమంత్రి అమిత్ షా విరుచుకుపడిన సంగతి తెలిసిందే. ఆ తర్వాత రిజర్వేషన్లపై తాను చేసిన వ్యాఖ్యలకు రాహుల్ వివరణ ఇచ్చుకున్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే.. రిజర్వేషన్లను 50 శాతానికి మించి తీసుకెళ్తామని క్లారిటీ ఇచ్చారు. ఈ క్రమంలోనే తాజాగా స్పందించిన జగదీప్ ధన్‌ఖడ్ కాంగ్రెస్ నేతపై ఈ వ్యాఖ్యలు చేశారు.

# తెలంగాణ విమోచనపై రేవంత్ వెనకడుగు

హైదరాబాద్, తెలంగాణ విమోచన దినోత్సవం నిర్వహించడంలో రేవంత్ రెడ్డి భయపడుతున్నారని కాంగ్రెస్ ప్రజా పాలనపై కేంద్రమంత్రి బండి సంజయ్ తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. ఎవరికి భయపడి ఈ నిర్ణయం తీసుకున్నారని ప్రశ్నించారు. తెలంగాణ సమాజానికి జవాబు చెప్పాలన్నారు. కేసీఆర్... రేవంత్ రెడ్డి సేమ్ టు సేమ్ అంటూ వ్యాఖ్యలు చేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వానికి, కాంగ్రెస్ ప్రభుత్వానికి అస్సలు తేడా లేదని ఎద్దేవా చేశారు. సెప్టెంబర్ 17పై సీఎం రేవంత్ రెడ్డి మాట మార్చటం సిగ్గుచేటన్నారు. ఆరు గ్యారంటీలను డైవర్ట్ చేయటానికే హైడ్రా పేరుతో డ్రామా ఆడుతున్నారని మండిపడ్డారు. ప్రజా పాలన దినోత్సవం కాదని... విమోచన దినోత్సవాన్ని అధికారికంగా జరపాలని డిమాండ్ చేశారు. రైతులను నడ్డి విరచటమే కాంగ్రెస్ ప్రజ పాలన అంటూ వ్యాఖ్యలు చేశారు. నిరుద్యోగులను మోసం చేయటమే కాంగ్రెస్ ప్రజాపాలన అని విమర్శించారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ ఎమ్మెల్యేలు కొట్టుకోవటమే ప్రజాపాలన అని అన్నారు. విదేశాల్లో భారతదేశంపై రాహుల్ గాంధీ వ్యాఖ్యలు సిగ్గుచేటన్నారు. టెర్రరిస్టులతో రాహుల్ గాంధీకి సంబంధాలున్నాయని ఆరోపించారు. ఎలక్షన్ కమిషన్ బీజేపీ కంట్రోల్‌లో ఉంటే 500 ఎంపీ సీట్లు గెలుచుకునేవాళ్ళమని తెలిపారు. సిక్కులను ఊచకోత కోసిందే రాహుల్ గాంధీ కుటుంబం అంటూ కేంద్రమంత్రి బండి సంజయ్ విరుచుకుపడ్డారు.

# ఉప ఎన్నికలు వచ్చినా గెలుపు కాంగ్రెస్‌దే

న్యూఢిల్లీ,తెలంగాణలో ఉపఎన్నికలు రాబోతున్నాయంటూ జోరుగా ప్రచారం జరుగుతున్న వేళ...ఈ ప్రచారంపై టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ స్పందించారు. రాష్ట్రంలో ఉప ఎన్నికలు వచ్చే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. ఒకవేళ వచ్చినా కాంగ్రెస్ ఖాతాలోనే చేరుతాయని టీపీసీసీ చీఫ్ తేల్చిచెప్పారు. గురువారం ఢిల్లీలో ఏఐసీసీ చీఫ్ ఖర్గేను మహేష్ కుమార్ కలిశారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ... 60 ఏళ్ళు రాజకీయాల్లో ఉన్న మహానాయకుడు ఏఐసీసీ అధ్యక్షుడిగా ఉన్నారని.. ఖర్గేను కలిసి ఆశీస్సులు తీసుకున్నానని అన్నారు. అన్ని వర్గాలను కలుపుకొని కాంగ్రెస్ బలోపేతానికి పనిచేయాలని ఖర్గే సూచన చేశారన్నారు. కాంగ్రెస్ కార్యకర్త మొదలుకొని సీనియర్ నాయకులను కలుపుకొని వచ్చే ఎన్నికల్లో ఇప్పుడు వచ్చిన స్థానాలకంటే ఎక్కువ సాధించి మళ్ళీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తామని ధీమా వ్యక్తం చేశారు. రాహుల్ గాంధీని ప్రధాని చేయడమే లక్ష్యంగా పనిచేయబోతున్నామన్నారు. మంత్రివర్గ విస్తరణ గురించి సీఎం, ఏఐసీసీ పెద్దలు మాట్లాడారని.. వారే నిర్ణయం తీసుకుంటారని తెలిపారు. కొత్త కమిటీ ఏర్పాటు అయ్యేంత వరకు పాత కమిటీలు పనిచేస్తాయన్నారు. బాధ్యతలు చేపట్టాక కొత్త కార్యవర్గంపై అధిష్టానంతో చర్చలు జరుపుతానని చెప్పారు. ప్రజలు నమ్మకంతో కాంగ్రెస్‌కు అధికారాన్ని ఇచ్చారని.. సమన్వయంతో పనిచేస్తున్నామని తెలిపారు. కమిటీల్లో అన్ని సామాజికవర్గాలకు సముచిత ప్రాధాన్యత ఉంటుందన్నారు. పార్టీ ఫిరాయింపులపై హైకోర్టు సమయం ఇచ్చిందని... మరికొంతమంది పార్టీలో చేరేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. కేటీఆర్ సవాళ్ళను పట్టించుకునే స్థితిలో లేరని... ప్రతిపక్ష పాత్ర ఇస్తే దాన్ని కూడా సమర్ధవంతంగా నిర్వహించే స్థితిలో లేరని విమర్శించారు. వర్షాలతో ప్రజలు ఇబ్బందుల్లో ఉంటే కేసీఆర్, కేటీఆర్ ఎక్కడ ఉన్నారని ప్రశ్నించారు. అలాగే అరికపూడి గాంధీ సాంకేతికంగా బీఆర్ఎస్ ఎమ్మెల్యే అని.. సాంకేతికంగా ఆయనకు పీఏసీ చైర్మన్ ఇచ్చామని టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ వెల్లడించారు.

## తెలంగాణ సర్కార్ కీలక నిర్ణయం!

హైదరాబాద్,చెరువులు, కుంటలు ఆక్రమించి నిర్మించిన కట్టడాలను కూల్చడమే లక్ష్యంగా తెలంగాణ ప్రభుత్వం హైడ్రా వ్యవస్థను రూపొందించింది. దీనికి సీనియర్ ఐపీఎస్ రంగనాథ్‌ను కమిషనర్‌గా నియమించింది. హైడ్రా ఏర్పాటు నుంచి కబ్జాదారులు వణికిపోతున్నారు. అలాగే.. హైడ్రా ఏర్పాటు మరుసటి రోజు నుంచే తన పనిని ప్రారంభించింది. ఎక్కడికక్కడ అక్రమ నిర్మాణాలను కూల్చివేస్తూ వస్తోంది. పేద, ధనిక అనే తేడా లేకుండా అందరినీ ఒకేతీరుగా చూస్తే.. తన పని తాను చేసుకుపోతోంది. హైదరాబాద్ పరిధిలోని చెరువులు, కుంటలు, నాలాలు, పార్కులు, ప్రభుత్వ స్థలాలు, ఆటస్థలాలతో పాటు ప్రభుత్వ ఆస్తుల సంరక్షణే ధ్యేయంగా హైడ్రా పనిచేస్తోంది. హైడ్రా ఇప్పటివరకు 74 రోజుల డిమాలిషన్ ఆపరేషన్‌లో భాగంగా 23 ప్రాంతాల్లోని 262 కట్టడాలను కూల్చివేసింది. పొలిటికల్ లీడర్లే కాకుండా.. సెలబ్రెటీలు, వ్యాపార వేత్తలు, కమర్షియల్ కాంప్లెక్స్‌లను నేలమట్టం చేసినట్లు కమిషనర్ రంగనాథ్ ప్రకటించారు. పలువురికి నోటీసులు జారీ చేసి స్వచ్ఛందంగా కూల్చివేయాలని ఆదేశాలిచ్చింది. గడువు లోపు కూల్చకుంటే ఆ తర్వాత తామే కూల్చేస్తామంటూ పేర్కొంది. ఈ కూల్చివేతలతో ఇప్పటివరకు 111.72 ఎకరాల చెరువుల భూమిని స్వాధీనం చేసుకున్నట్లు కమిషనర్ వెల్లడించారు.అయితే.. హైడ్రా పనితీరుకు ప్రజల, పొలిటీషియన్ల నుంచి సానుకూల స్పందన వస్తోంది. మొన్నటికి మొన్న ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ సైతం హైడ్రా సేవలను కొనియాడారు. దాంతో తెలంగాణ ప్రభుత్వం కూడా హైడ్రా విషయంలో కొత్త కొత్త నిర్ణయాలు తీసుకుంటోంది. ఇటీవలే హైడ్రా పరిధిని సైతం పెంచింది. హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్-మల్కాజిగిరి, సంగారెడ్డి జిల్లాల్లో ఓఆర్ఆర్ వరకు హైడ్రా పరిధి పెంచింది. అలాగే.. పోలీస్ ఫోర్స్‌ను కూడా ఇచ్చింది. వీటితోపాటు మరికొన్ని అధికారాలు కట్టబెట్టేందుకు సిద్ధపడింది.హైడ్రా వ్యవస్థను అన్నిజిల్లాల్లోనూ ఏర్పాటు చేయాలని ప్రజల నుంచి భారీగానే డిమాండ్ వినిపిస్తోంది. దాంతో ఇప్పటికే జిల్లాల్లోనూ ఏర్పాటు విషయంలో కలెక్టర్లు నిర్ణయం తీసుకోవాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించారు. ఆక్రమణలను క్రమబద్ధీకరించేది లేదని ఆయన తేల్చిచెప్పారు.ఈ క్రమంలో హైడ్రాకు మరిన్ని అధికారాలు కల్పిస్తూ ప్రభుత్వం ప్రత్యేకంగా ఓ చట్టం తీసుకొచ్చేందుకు సిద్ధమైనట్లు తెలుస్తోంది. తెలంగాణ భూ ఆక్రమణ చట్టం -1905కి సవరణ చేయాలని నిర్ణయించింది. రెవెన్యూ, ఇరిగేషన్, జీహెచ్ఎంసీ, బీ పాస్, వాల్టా, ఫైర్ సర్వీసెస్ శాఖలకు చట్టం ద్వారా ఉన్న కొన్ని అధికారాలను ఈ కొత్త ఆర్డినెన్స్ ద్వారా హైడ్రాకు అప్పగించేందుకు ప్రయత్నాలు జరుగుతున్నట్లు సమాచారం.ఇప్పటికే హైడ్రా పరిధిలో ఆస్తుల సంరక్షణ, విపత్తుల నిర్వహణ విభాగాలు ఇతర శాఖలకు సంబంధించిన అధికారాలు ఉన్నాయి. హైడ్రాకు మరిన్ని అధికారాలు ఇస్తేనే లక్ష్యం పూర్తిస్థాయిలో నెరవేరుతుందని ప్రభుత్వం భావిస్తున్నట్లు తెలుస్తోంది. రెవెన్యూ, ఇరిగేషన్ ఇతర శాఖల అధికారాలు బదలాయింపుతోపాటు హైడ్రా గవర్నింగ్ బాడీలో సీసీఎల్ఏ ఉండాలని, మిగిలిన చట్టాల్లోని నిబంధనల్లోనూ కొన్ని మార్పులు తేవాలని ఇటీవల సంప్రదించిన న్యాయవిభాగం సూచనలు చేసిందని సమాచారం. ఈ మేరకు సంబంధిత శాఖలతో చర్చించిన ప్రభుత్వం.. ఆ తరువాత తెలంగాణ భూ ఆక్రమణ చట్టం -1905కి సవరణ చేయాలని నిర్ణయానికి వచ్చిందట. మంత్రివర్గం ఆమోదంతో ఈ ఆర్డినెన్స్‌ను అమల్లోకి తీసుకురావాలని ప్రభుత్వం ఆలోచనగా తెలుస్తోంది.

## జ్ఞానమే మన జీవిత ఆమర్గం!

తిరుమల, జ్ఞానాన్ని సముపార్జించాలి. అదే మనకు మార్గదర్శనం చేస్తుంది. అది మనవరకే కాకుండా నలుగురితో పంచుకోవాలి. మన జ్ఞానం అందరికీ ఉపయోగపడాలి. ఎందుకంటే మనం సాధించాలనుకొన్న కార్యంలో సన్నిహితులు మనకు సహాయం చేస్తారు. అప్పుడు మన సాధన సులువవుతుంది. నువ్వు ఈ కార్యం సాధించగలవు అంటూ హితులు, మిత్రులు, సహచరులు ధైర్యం చెబితేనే హనుమ సముద్రం దాటి లంకకు చేరి కార్యం సాధించుకొని వచ్చి 'చూశాను సీతను' అనగలిగాడు. మనం ఏదైనా గొప్ప కార్యాన్ని తలపెట్టి పూర్తి చేయాలనుకొంటే మనకో మంచి స్నేహితుడు ఉండాలి. అతడు విమర్శకుడు, మార్గదర్శకుడైతే ఎన్నో మంచి మాటలను ఉపదేశిస్తాడు. అప్పుడు మనం అనుకొన్న సాధన సఫలమై తీరుతుంది. మనందరిలో ప్రత్యేకత ఉంది. కానీ, దాన్ని కనిపెట్టే తీరిక ఓపిక ఉంటే ఏది సాధించడంలోనైనా మనలో ప్రాజ్ఞత వికసిస్తుంది. సూర్యవంశానికి చెందిన భగీరథుడు సగరుడి వారసులకు ఉత్తమ గతులను కలగజేసేందుకు దివిజ గంగను భువికి తెచ్చే మహా ప్రయత్నం చేశాడు. ఈ సాధననే భగీరథ సాధన అన్నారు. ప్రతి మనిషీ అద్భుతంగా జీవించాలని ఆదిశంకరాచార్యులు తరచూ అనేవారట. అలా బతికితే ప్రతి రోజూ సాధనకు మనసు ఉరకలు వేస్తుంది. రాబోయే రోజులన్నీ ఆశాజ్యోతులవుతాయి. ఆదిశంకరులు దేశాన్ని మొత్తం కాలినడకన పర్యటించి తాను తలపెట్టినట్లు

# చంద్రబాబుపై ఒక్కటి కూడా నిలవని అవినీతి కేసులు



హైదరాబాద్/విజయవాడ, తెలుగుదేశం పార్టీ అధినేత, ఏపీ సీఎం చంద్రబాబునాయుడుది సుదీర్ఘ రాజకీయ చరిత్ర. నాలుగు దశాబ్దాలకపైగా ప్రజా జీవితంలో ఉన్నారు. నాలుగోసారి సీఎంగా ఉన్నారు. మిగిలిన కాలం ప్రతిపక్ష నేతగా ఉన్నారు. ఇంత కీలకమైన బాధ్యతలు నిర్వర్తించిన వారిపై ఆరోపణలు రావడం.. కేసులు నమోదవడం సహజం. అయితే చంద్రబాబునాయుడు పై జగనమోహన్ రెడ్డి ప్రభుత్వంలో పెట్టిన కేసులు తప్ప.. అంతకు ముంద కేసులు లేవు. ప్రజా ఉద్యమాల్లో పాల్గొన్న ఒకటి రెండు కేసులు ఉండేవి. కానీ ఆయనపై లెక్కలేన్ని పిటిషన్లు కోర్టుల్లో పడ్డాయి. అలాగే హౌస్ కమిటీలు విచారణలు జరిపాయి. కానీ ఏవీ తేల్చలేకపోయాయి. తాజాగా ఐఎంజీ పిటిషన్లోనూ ప్రాథమిక ఆధారాలు లేవని హైకోర్టు తేల్చింది. దీంతో ఈ కేసు విషయంలో ఎవరిలోనైనా అనుమానాలు ఉంటే క్లియర్ అయినట్ల అయింది. చంద్రబాబు మొదటి సారి, రెండో సారి సీఎంగా ఉన్నప్పు అప్పటి ప్రతిపక్ష నేతగా ఉన్న వైఎస్ రాజశేఖర్ రెడ్డి కోర్టుల్లో పలు పిటిషన్లు వేశారు. వాటిని పూర్తి స్థాయిలో విచారణ చేయక ముందే ఉపసంహరించుకున్నారు. తర్వాత వైఎస్ అధికారంలోకి వచ్చిన తర్వాత కనీసం 23 హౌస్ కమిటీలు వేశారని టీడీపీ నేతలు చెబుతూంటారు. అనేక కమిటీలు చంద్రబాబు పదేళ్ల పాలనలో అవినీతిని వెలికి తీసేందుకు ప్రయత్నించాయి. ఇప్పుడు కోర్టు కొట్టేసిన ఐఎంజీ సహా అనేక ఒప్పందాలను పరిశీలించారు. చంద్రబాబుకు ఆయన కుటుంబానికి ఏమైనా అనుచిత లబ్ధి కలిగిందా.. ఆయన కుటుంబానికి ఎక్కడైనా బినామీ ఆస్తులున్నాయా అన్నదానిపై ఆరా తీశారు. అన్ని ఆరోపణలే కానీ ఒక్కటి రుజువులు చూపించలేకపోయారు. చంద్రబాబుపై ఎవరైనా కోర్టల్లో పిటిషన్లు వేస్తే స్టే తెచ్చుకుంటారని ఆయన ఇలా పదుల సంఖ్యలో స్టేలు తెచ్చుకున్నారని రాజకీయ ప్రత్యర్థులు ఆరోపిస్తూ ఉంటారు. కానీ ఆయనపై ఎలాంటి కేసులు పెండింగ్ లో లేవు. జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం వచ్చిన తర్వాత నమోదు చేసిన ఇరవైపికి పైగా కేసులు తప్ప.. చంద్రబాబుపై అంతకు ముందు కేసులు లేవు. మహారాష్ట్రలో బాబ్లీ ప్రాజెక్టు పోరాటం కేసు ఉంది. అయితే ఏ కేసులోనూ చంద్రబాబు స్టే తెచ్చుకోలేదు. ఏపీలో జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చాక చంద్రబాబుపై పదుల సంఖ్యలో కేసులు నమోదయ్యాయి. తనపై ఎన్ని కేసులు నమోదు చేశారో తనకే తెలియడం లేదని. పోలీసులు కూడా చెప్పడం లేదని. కోర్టును ఆశ్రయించాల్సి వచ్చింది. చివరికి ఆయనపై ఇరవైకిపైగా కేసులు ఉన్నట్లుగా లెక్క తేల్చారు. ఇవన్నీ తప్పుడు కేసులేనని టీడీపీ ఆరోపణ. అనేక అవినీతి కేసులు పెట్టినప్పటికి.. ఫలానాస్కాంలో చంద్రబాబు, ఆయన కుటుంబానికి ఇంత డబ్బులు ముట్టాయన్న మనీ ట్రయల్ ను మాత్రం దర్యాప్తు సంస్థలు కోర్టుకు సమర్పించలేకపోయాయి. నిధుల మళ్లింపు, దుర్వినియోగం అనే ఆరోపణలతో కేసులు పెట్టారు కానీ.. వాటిని నిరూపించే విషయంలో కోర్టుల ముందు.. ప్రజల ముందు వివరాలు పెట్టలేకపోయారు. ఐఎంజీ పేరుతో క్రీడాభివృద్ధి నిమిత్తం హైదరాబాద్ గచ్చిబౌలి, రంగారెడ్డి జిల్లా మామిడిపల్లిలలో 850 ఎకరాల భూకేటాయింపులతోపాటు 2003లో కుదుర్చుకున్న అవగాహన ఒప్పందాలపై సీబీఐ దర్యాప్తు జరిపించాలంటూ విజయసాయిరెడ్డి, న్యాయవాది టి.శ్రీరంగారావు, ఏబీకే ప్రసాద్ దాఖలు చేసిన పిటిషన్లను తెలంగాణ హైకోర్టు బుధవారం కొట్టివేసింది. 2012లో దాఖలు చేసిన ఈ ప్రజాప్రయోజన వ్యాజ్యాలపై ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఆలోక్ అరాధే, జస్టిస్ జె.శ్రీనివాసరావులతో కూడిన ధర్మాసనం తాజాగా తీర్పు వెలువరించింది. రాజ్యాంగంలోని అధికరణ 226 కింద విచక్షణాధికారంతో న్యాయస్థానం ఆదేశాలు జారీచేయాలంటే కోర్టును ఆశ్రయించే వ్యక్తి నిజాయతీతో, సదుద్దేశంతో ఉండాలని, ఎలాంటి వాస్తవాలను దాచరాదని హైకోర్టు ఈ సందర్భంగా వ్యాఖ్యానించింది. న్యాయప్రక్రియ దుర్వినియోగం కాకుండా చూడాల్సిన అవసరం ఉందని పేర్కొంది. చట్టం చదరంగం ఆట కాదని.. వాస్తవాలతో కోర్టుకు రావాల్సి ఉందని స్పష్టం చేసింది. గతంలో వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి తల్లి వై.ఎస్.విజయమ్మ వేసిన ప్రజాప్రయోజన వ్యాజ్యంలో, అనంతరం పాల్వాయి గోవర్ధన్‌రెడ్డి దాఖలు చేసిన క్రిమినల్ కేసులోనూ ఐఎంజీ భారత అకడమీస్ ప్రైవేట్ లిమిటెడ్‌కు భూముల కేటాయింపు విషయం ఉన్నా.. దీన్ని ప్రస్తావించకుండా విజయసాయిరెడ్డి తదితరులు ఈ వ్యవహారంలో సీబీఐ దర్యాప్తు కోరుతూ పిటిషన్ వేయడాన్ని హైకోర్టు తప్పుబట్టింది. ఇప్పటికే తేల్చిన అంశాలపై తిరిగి పిటిషన్ వేయడాన్ని, రాజకీయ ప్రత్యర్థిని లక్ష్యంగా చేసుకోవడాన్ని, ఆరేళ్లపాటు మౌనంగా ఉండి తర్వాత కోర్టును ఆశ్రయించడాన్ని అంగీకరించలేమని ధర్మాసనం తేల్చిచెప్పింది. ఐఎంజీ వ్యవహారంపై సీబీఐ దర్యాప్తునకు ఆదేశించడానికి ఎలాంటి కారణాలు చూపలేకపోయారని వ్యాఖ్యానించింది. ప్రజాప్రయోజన వ్యాజ్యం దాఖలు చేసిన వ్యక్తుల పూర్వాపరాలను కూడా పరిశీలించాల్సి ఉందని పేర్కొంది. పిటిషనర్లలో ఒకరైన విజయసాయిరెడ్డి వై.ఎస్.రాజశేఖర్‌రెడ్డి కుటుంబ సలహాదారని, జగన్ ఏర్పాటు చేసిన వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ తరఫున రాజ్యసభకు ఎంపికయ్యారంది. ఉమ్మడి రాష్ట్ర ముఖ్యమంత్రిగా చంద్రబాబు జరిపిన భూకేటాయింపులపై సీబీఐ దర్యాప్తు జరిపించాలంటూ వై.ఎస్.విజయమ్మ దాఖలు చేసిన పిటిషన్‌లో ఐఎంజీ వ్యవహారం ఉందని.. ఇందులో ఐఎంజీ ఎండీ అహోబిలరావు అలియాస్ బిల్లీరావు కూడా ప్రతివాదిగా ఉన్నారంది. హైకోర్టుతోపాటు సుప్రీంకోర్టు కూడా విజయమ్మ పిటిషన్లను కొట్టివేశాయని ధర్మాసనం పేర్కొంది. అనంతరం పాల్వాయి గోవర్ధన్‌రెడ్డి ఏసీబీ కోర్టులో ఫిర్యాదు దాఖలు చేయగా కొట్టివేసిందని, హైకోర్టు కూడా కొట్టివేసిందని పేర్కొంది. ఐఎంజీ భూముల వ్యవహారం ఒప్పందంపై సీబీఐ దర్యాప్తు చేయడానికి ఎలాంటి కేసు నమోదు చేయడంగానీ, ఫిర్యాదుగానీ లేవని ధర్మాసనం పేర్కొంది. 2006లో సీబీఐ దర్యాప్తు నిమిత్తం రాష్ట్ర ప్రభుత్వం జీవో జారీ చేసిందని.. అయితే ప్రాథమిక దర్యాప్తు జరిపి నివేదిక సమర్పించాలంటూ సీబీఐ 2007 జనవరిలో ప్రభుత్వానికి లేఖ రాసిందని తెలిపింది. అనంతరం మరో 8 నెలల తరువాత మరో లేఖ రాసినా రాష్ట్ర ప్రభుత్వం ప్రాథమిక దర్యాప్తు జరిపించి నివేదిక సమర్పించలేదని వెల్లడించింది. అనంతరం అప్పటి ముఖ్యమంత్రి దర్యాప్తు చేపట్టాలంటూ సీబీసీఐడీకి ఆదేశాలు జారీ చేసినా.. దర్యాప్తు చేయలేదంది. దర్యాప్తు ఎందుకు నిర్వహించలేదో ప్రభుత్వం ఎలాంటి కారణాలనూ చెప్పలేదంది. అందువల్ల సీబీఐ దర్యాప్తునకు ఆదేశించడానికి ఎలాంటి కేసు లేదంటూ పిటిషన్లను తిరస్కరించింది.

# బీజేపీలో నేతల మధ్య తీవ్రమవుతున్న కలహాలు..!

హైదరాబాద్,బీజేపీ అంటే క్రమశిక్షణకు మారు పేరు. పార్టీ అధ్యక్షుడు ఏది చెబితే అదే ఫైనల్. పార్టీ తరఫున ఎవరు ఏం మాట్లాడాలన్నా ఓ పద్ధతి ఉంటుంది. ముందుగా అనుకున్న విధంగానే ఎవరైనా మాట్లాడాలి.. కానీ, ప్రస్తుతం పార్టీలో ఆ పరిస్థితులు మారాయంటున్నారు. ఎవరికి వారే యమునా తీరే అన్నట్లు కమలం నేతల వ్యవహరిస్తున్నారని విమర్శలు వినిపిస్తున్నాయి. నేనే రాజు.. నేనే మంత్రి అన్నట్లు నేతలు ఎవరికి వారుగా వ్యవహరిస్తుండటం వల్ల కమలంలో కలహాలు తీవ్రమవుతున్నాయని టాక్ వినిపిస్తోంది.

నేతల మధ్య తీవ్రమవుతున్న బేదాభిప్రాయాలు..!

తెలంగాణ బీజేపీలో నేతల మధ్య భేదాభిప్రాయాలు తీవ్రమవుతున్నాయనే టాక్ వినిపిస్తోంది. ఎంతో క్రమశిక్షణ గల కమలం పార్టీని ప్రస్తుతం రెండుగా విభజించి చెబుతున్నారు. 2019కి ముందు 2019 తరువాత బీజేపీ అంటూ పార్టీని రెండుగా విభజిస్తున్నారు. కేంద్రంలో బీజేపీ రెండోసారి అధికారం చేపట్టిన తర్వాతే తెలంగాణలో ఆ పార్టీ బలోపేతమవుతూ వచ్చింది. 2019లో తెలంగాణ నుంచి నాలుగు ఎంపీలు గెలవడంతో కమలం పార్టీలో చేరికలు ఎక్కువయ్యాయి. ఇక ప్రస్తుత కేంద్ర మంత్రి బండి సంజయ్ రాష్ట్ర పార్టీ అధ్యక్షుడిగా ఉండగా చేసిన ప్రజా సంగ్రామ యాత్ర ద్వారా పార్టీలో చేరికలు మరింతగా పెరిగాయని చెబుతారు. ఇలా పార్టీ మూడోసారి అధికారంలోకి వచ్చాక గతం ఒక తీపి జ్ఞాపకంగానే మిగిలిపోతుందనే టాక్ వినిపిస్తోంది. అసెంబ్లీ ఎన్నికల ముందు పార్టీలో ప్రారంభమైన విభేదాలు%ా% ఇప్పటికీ సమసిపోలేదని తాజా ఉదంతాలు రుజువు చేస్తున్నాయి.

నిత్యం అసంతృప్తితో రగిలిపోతున్నారు..

ఇతర పార్టీల నుంచి బీజేపీలోకి వచ్చిన నేతల్లో కొందరు తమకు సరైన గౌరవం దక్కడం లేదని నిత్యం అసంతృప్తితో రగిలిపోతున్నట్లు ప్రచారం జరుగుతోంది. ముఖ్యంగా బీజేఎల్పీ నేత మహేశ్వర్‌రెడ్డికి తగిన ప్రొటోకాల్ ఇవ్వడం లేదని విమర్శలు వినిపిస్తున్నాయి. ఇటీవల జరిగిన కొన్ని సంఘటనలు ఇందుకు ఉదాహరణగా చెబుతున్నారు.

తనను చిన్నచూపు చూస్తున్నారని మహేశ్వర్ రెడ్డి భావన..

ఇటీవల వరద ప్రాంతాల బాధితులను పరామర్శించేందుకు బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడి సూచన మేరకు రెండు బృందాలను నియమించారు. ఇందులో ఒక బృందం కేంద్ర మంత్రి బండి సంజయ్ నేతృత్వంలో ఖమ్మంలో పర్యటించగా, మరొకటి ఎంపీ ఈటల రాజేందర్ నేతృత్వంలో మహబూబాబాద్ వెళ్లింది. అయితే ఈటెల బృందంలో బీజేఎల్పీ నేత మహేశ్వర్ రెడ్డిని సభ్యుడిగా పెట్టడాన్ని ఆయన జీర్ణించుకోలేక పోతున్నారట. ఒక బృందాన్ని నియమిస్తే బీజేపీ ఎల్పీ నేతగా తాను నేతృత్వం వహించాలని లేదంటే తనను పూర్తిగా మినహాయించాలి కానీ సాధారణ బృంద సభ్యుడిగా ఎలా నియమిస్తారని పార్టీ నాయకత్వాన్ని ప్రశ్నిస్తున్నారు మహేశ్వర్‌రెడ్డి. తనను చిన్నచూపు చూస్తున్నారని భావించిన బీజేపీ ఎల్పీ నేత మహేశ్వర్ రెడ్డి వరద ప్రాంతాల పర్యటనకు దూరంగా ఉన్నట్లు చెబుతున్నారు.

ఎల్పీ లీడర్‌ను ఆహ్వానించకపోవడమేంటని ఆగ్రహం..

ఇదిలా కొనసాగుతుండగానే బీజేపీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ఓ ప్రైవేటు హోటల్ లో అట్టహాసంగా చేపట్టారు కమలనాథులు. ఈ కార్యక్రమానికి కనీసం బీజేఎల్పీ నేతను ఆహ్వానించలేదన్న వార్త గుప్పు మంటోంది. మీడియాకు పంపించిన ఇన్విటేషన్ లో కేంద్ర మంత్రులు, ఎంపీల పేర్లు పెట్టినా బీజేఎల్పీ నేత పేరు పెట్టలేదట. మాజీ ఎమ్మెల్యేలు, మాజీ మంత్రులను పిలిచి ఎల్పీ లీడర్‌ను ఆహ్వానించకపోవడమేంటని మహేశ్వర్‌రెడ్డి అనుచరులు నొచ్చుకుంటున్నారని చెబుతున్నారు.

ఇదేనా బీజేపీ ఎల్పీ లీడర్‌కు ఇచ్చే మర్యాద? అంటూ ఆగ్రహం..

ఇవి ఈ వారం రోజుల్లో జరిగిన సంఘటనలని.. గతంలో కూడా ఇలాంటి సంఘటలను చాలా ఉన్నాయని అంటున్నారు. ఎల్పీ నేతకి పార్టీ సమావేశాలలో వేదికపైకి ఆహ్వానించడం లేదని, పార్టీ కార్యాలయంలో ప్రత్యేకంగా గది ఇవ్వడం లేదని ఆవేదన వ్యక్తమవుతోంది. చివరికి పార్టీ బ్యానర్లలో మహేశ్వర్‌రెడ్డి ఫొటో కూడా వేయడం లేదని ఆయన అనుచరులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ఇదేనా బీజేపీ ఎల్పీ లీడర్‌కు ఇచ్చే మర్యాద? అంటూ మహేశ్వర్‌రెడ్డి కూడా ఆగ్రహంతో ఉన్నట్లు చెబుతున్నారు.

బీజేపీలో చేరిన వారితోనే ఇలాంటి సమస్యలు వస్తున్నాయన్న సీనియర్లు..

అయితే మహేశ్వర్‌రెడ్డి బాధపై పార్టీలో భిన్న స్వరాలు వినిపిస్తున్నాయి. సిద్ధాంతాలు, పార్టీ విధానాలు తెలియకుండా బీజేపీలో చేరిన వారితోనే ఇలాంటి సమస్యలు వస్తున్నాయని చెబుతున్నారు.

ముఖ్యమైన పదవులు ఇచ్చినా సంతృప్తి చెందడం లేదని, త్యాగాలు చేసి వారికి పదవులు కట్టబెడితే వారిలో సంతృప్తి ఉంటుందని.. పార్టీ లైన్ తెలియని వారే ఇలాంటి వాదనలు తెరపైకి తెస్తున్నారని మహేశ్వర్‌రెడ్డి ఆవేదనను కొట్టిపడేస్తున్నారు బీజేపీ సీనియర్ నేతలు. మొత్తానికి ఈ వ్యవహారం పరిశీలిస్తే బీజేపీలో పాత, కొత్త నేతల మధ్య సమన్వయం ఇప్పటికీ కుదరడం లేదనే అభిప్రాయం వ్యక్తమవుతోంది.

# తదుపరి మూసీ ఆక్రమణలపై దృష్టి

హైదరాబాద్,రాష్ట్రంలో హైడ్రా దూసుకుపోతోంది. ఎక్కడా వెనకడుగు వేయడం లేదు. ఎన్ని విమర్శలు వచ్చినా పట్టించుకోవడం లేదు. ఇప్పటివరకు చేసింది కొంతే అయినా..హైడ్రా పనితీరుకు ప్రజల్లో మంచి పేరు వస్తోంది. ఆక్రమణలు కూల్చాల్సిందేనని అంటున్నారు. రాజకీయనేతలు, రియల్టర్ల ఆక్రమణలు తొలుత కూల్చాలని కోరుకుంటున్నారు. నాలాలను ఆక్రమించిన వారు ఎవరైనా ఊరుకోవద్దని ప్రజలు సూచిస్తున్నారు. ఈ క్రమంలో మూసీ డెవలప్‌మెంట్ కోసం సిఎం రేవంత్ దృష్టి సారించారు. ఇందుకు అనుగుణంగా మూసీ ఆక్రమణలపై హైడ్రా దృష్టి పెడుతుందని అంటున్నారు.మూసి ఆక్రమణల తొలగింపు హైడ్రా తదుపరి టార్గెట్‌గా ఉంది. ఈ వారాంతంలో మూసి వైపుకు హైడ్రా బుల్డోజర్లు దూసుకెళ్లనున్నాయి. మూసిలో ఇళ్లను నిర్మించిన వారిపై చర్యలకు హైడ్రా సిద్ధమైంది. మూసి ఆక్రమణల తొలగించేందుకు రంగం సిద్ధమైంది. గత 15 ఏళ్ళలో మూసి ఎఫ్టిఎల్, బఫర్ జోన్లలో నిర్మాణాలు భారీగా వెలిశాయి. ఇప్పటికే చాదర్‌ఘాట్, మూసారాంబాగ్ మూసి ఆక్రమణలకు పాల్పడ్డ వారికి నోటీసులు జారీ అయ్యాయి.అర్హులైన బాధితులకు డబుల్ బెడ్ రూమ్ ఇళ్ళు కేటాయించేలా ప్రభుత్వం ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేస్తోంది. మూసి ఆక్రమణలపై ప్రభుత్వానికి హైడ్రా సమగ్ర నివేదిక అందజేసినట్లు తెలుస్తోంది. మూసిలో 10 వేలకు పైగా ఇళ్ళు ఉన్నట్లు రెవెన్యూ అధికారులు గుర్తించారు. అలాగే కొందరు మూసీలో మట్టి నింపి ఆక్రమించి వ్యాపార సముదాయాలు కట్టారు. గండిపేట నుంచి మొదలు నాగోల్ వరకు అనేక చోట్ల ఆక్రమణలు స్పష్టంగా కనిపిస్తున్నారు. మరోవైపు చెరువుల పరిరక్షణ లక్ష్యంతో ఏర్పాటైన హైడ్రా ని ప్రభుత్వం మరింత బలోపేతం చేస్తోంది. ఈ మేరకు ప్రభుత్వ స్థలాల సంరక్షణ, చెరువులు, నాలాలు, కుంటల ఆక్రమణలపై చట్టపరమైన చర్యలు తీసుకునేందుకు, అక్రమ కట్టడాలను కూల్చివేసేందుకు సంబంధించిన సర్వాధికారాలను హైడ్రాకు ఇచ్చేందుకు సిఎం రేవంత్ రెడ్డి దండగా ఉన్నారు. రెవెన్యూ, ఆక్రమణల నిరోధం చట్టంపై కలెక్టర్ల నుంచి కిందిస్థాయి వరకు ఉన్న అధికారాలను హైడ్రాకు అప్పగించేం దుకు అభ్యంతరాలు లేవని న్యాయ శాఖ స్పష్టం చేసింది. ఈ నేపథ్యంలో తదుపరి చర్యలు తీసుకోవాలని కోరుతూ రెవెన్యూ శాఖ ముఖ్య కార్యదర్శి నుంచి ఫైల్ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి వద్దకు వెళ్లింది. ఒకటి, రెండు రోజుల్లో సీఎం రేవంత్‌రెడ్డికి చేరనుంది. ఆ వెంటనే నిర్ణయం తీసుకునే అవకాశం ఉందని సమాచారం. దీంతో రెవెన్యూ, జీహెచ్ఎంసీ, హెచ్ఎండీఏ, నీటి పారుదల, పంచాయతీ రాజ్, రోడ్లు-భవనాలు తదితర ముఖ్య శాఖల అధికారాలు హైడ్రాకు దక్కనున్నాయి. దీంతో ఇక హైదరాబాద్‌లో ఆక్రమణలపై హైడ్రా మరింద దూకుడు ప్రదర్శించనుంది. మూసీ పరివాహకం క్లీన్ కానుంది. అలాగే చెరువులకు విముక్తి దక్కనుంది.

## నియంత్రణకు చట్టం దిశగా సర్కార్ ?

హైదరాబాద్,పదేళ్ల బిఆర్ఎస్ ప్రభుత్వం కూలిపోయి కాంగ్రెస్ అధికారంలోకొచ్చింది. గతంలో కెసిఆర్ ప్రభుత్వం మీడియాను అణచి వేసింది. ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా నిలిచే మీడియా గొంతు నొక్కేయడానికి బిఆర్ఎస్ చేసిన పాపాలు అన్నీ ఇన్నీ కావు. వైఎస్ ఆర్ రాజశేఖరరెడ్డి హాయంలో జర్నలిస్ట్ లకు 70 ఎకరాల కేటాయింపు జరిగింది. న్యాయవివాదాల్లో చిక్కుకుని గత రెండేళ్ల క్రితం తుది తీర్పు వచ్చింది. సుప్రీంకోర్టు ఇచ్చిన ఈ తుది తీర్పును అధికారం కోల్పోయే వరకు కెసీఆర్ అమలు చేయలేదు. జర్నలిస్ట్ లకు అన్యాయం జరిగింది అప్పటి పీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి గొంతెత్తి మాట్లాడారు. మేనిపె స్టోలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో వస్తే ఆ భూములను అప్పగిస్తున్నారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలో వచ్చి రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రయ్యారు. ఇచ్చిన హామీ ప్రకారం జర్నలిస్ట్ లకు భూమి అప్పగించే కార్యక్రమం రవీంద్రభారతిలో జరిగింది. తన చేతుల మీదుగా జవహార్ హౌజింగ్ సొసైటీకి మెమో అంద జేసిన రేవంత్ రెడ్డి సందర్భంలేకుండానే యూట్యూబ్ ఛానల్ పై నిప్పులు చెరిగారు. రేవంత్ రెడ్డి స్వగ్రామంలో ఇటీవలే ఇద్దరు మహిళా జర్నలిస్ట్ లు ప్రజాపాలన అమలు తీరుతెన్నులను సందర్శించారు. వారిని కాంగ్రెస్ కార్యకర్తలు అడ్డుకున్నారు. ఈ ఇద్దరు మహిళా జర్నలిస్టులలో ఒక యూ ట్యూబర్ ఉన్నారు. చెరువుల పరిరక్షణ కోసం హైడ్రా చేపట్టిన కూల్చివేతలు ముఖ్యమంత్రికి వర్తించవా అని మరో యూట్యూబర్ రేవంత్ స్వగ్రామానికి వెళ్లారు. ఎఫ్ టిఎల్ , బఫర్ జోన్ లో ఉన్న రేవంత్ ఇల్లును ఆ యూట్యూబర్ షూట్ చేశారు.ఈ ఇల్లును హైడ్రా కమిషనర్ రంగనాథ్ ఎందుకు కూల్చడం లేదని ఆ యూట్యూబర్ ప్రశ్నించారు. సోషల్ మీడియాలో ఈ వీడియో వైరల్ కావడం రేవంత్ రెడ్డికి ఆగ్రహం కలిగించింది. మహిళా జర్నలిస్ట్ అని చూడకుండా ఇక్కడ కూడా కాంగ్రెస్ కార్యకర్తలు దురుసుగా ప్రవర్తించారు. ఈ యూట్యూబర్ గత ఎన్నికల్లో కేసీఆర్ అవినీతి అక్రమాలను ప్రశ్నిస్తూ కాంగ్రెస్ పార్టీకి సపోర్ట్ చేశారు. మహిళా జర్నలిస్ట్ ల టార్గెట్ గా రేవంత్ రెడ్డి రవీంద్రభారతిలో మాట్లాడినట్టు పరిశీలకులు చెబుతున్నారు. అంతకు క్రితం రోజు ఈ యూట్యబర్ రేవంత్ ను ఏకిపారేయడం. రేవంత్ ఇల్లు బఫర్ జోన్ లో ఉందని ఇంతవరకు ఏ మీడియా సంస్థ ప్రచారం చేయలేదు. కానీ ఈ యూట్యూబర్ రేవంత్ టార్గెట్ గా ప్రచారం చేయడం ముఖ్యమంత్రికి మిగుడు పడలేదు. యూట్యూబర్ల సహకారంతో అధికారంలో వచ్చిన కాంగ్రెస్ పార్టీ అవే యూట్యూబ్ లను కట్టడి చేయడం చూస్తోంది. ఏరుదాటకముందు వీరమల్లన్న ఏరుదాటిన తర్వాత బోడి మల్లన్న అన్నట్టు తయారైంది అని నెటిజన్లు అంటున్నారు. ఈ యూట్యూబ్ లను కట్టడి చేయడానికి జర్నలిస్ట్ లకు భూమి అప్పగించే కార్యక్రమమే వేదిక అయింది. పేట్ బషీర్ బాద్ లోని 38 ఎకరాల భూమిని అప్పగించిన మెమో అందజేత కార్యక్రమంలో యూట్యూబ్ ల నియంత్రణకు శ్రీకారం చుట్టారు. మీడియా అకాడమీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి ప్రసంగంలో కూడా యూట్యూబర్లు టార్గెట్ అయ్యారు. అక్రిడేషన్, హెల్త్ కార్డులు యూట్యూబ్ జర్నలిస్ట్ లకు ఇచ్చే విషయం చర్చ జరుగుతుంది. యూట్యూబర్‌లను పూర్తి స్థాయిలో కట్టడి చేయడానికి కాంగ్రెస్ ప్రభుత్వం చట్టం చేయనుందని తెలుస్తోంది. ప్రస్తుతం లబ్దిదారులైన జర్నలిస్ట్ లు, యూట్యూబ్ జర్నలిస్ట్ లకు మధ్య చిచ్చు రాజేయాలని కాంగ్రెస్ ప్రభుత్వం చూస్తోంది. గతంలో కెసీఆర్ ప్రభుత్వం కూడా ఇదే వైఖరి అవలంబించింది. జవహార్ సొసైటీ జర్నలిస్ట్ లకు కొత్తగా జర్నలిజంలో వచ్చిన జర్నలిస్ట్ లకు ఈ భూమిని ముడిపెట్టారు. అందరికీ ఒకే సారి అంటూ వాయిదాలు వేశారు. సతీలీలావతి సినిమాలో కమల్ హసన్ దగ్గరికి ఫ్రెండ్ భార్య వచ్చి నా భర్త ఎప్పుడొస్తాడు అని అడిగితే దసరాకు వస్తాడు అని చెబుతాడు. దసరాకు రాకపోయేసరికి ఫ్రెండ్ భార్య మళ్లీ కమల్ హసన్ ను అడిగితే దీపావళికి వస్తాడు అని చెబుతాడు. దీపావళికి రాకపోయేసరికి మళ్లీ ఫ్రెండ్ భార్య అడుగుతుంది. ఈ సారి సంక్రాతికి తప్పకుండా వస్తాడని కమల్ హసన్ చెబుతాడు. ఇలా కేసీఆర్ కూడా ఈ పండుగ అని జర్నలిస్ట్ లకు మభ్యపెట్టాడు.రెండు దశాబ్దాల క్రితం కొనుగోలు చేసిన భూమిని కానీ రేవంత్ రెడ్డి యూట్యూబర్లను కించపరిచేలా మాట్లాడి చర్చనీయాంశమయ్యారు. రెండుదశాబ్దాల నుంచి పెండింగ్‌లో ఉన్న భూమిని లబ్దిదారులకు అందించే కార్యక్రమంలో కేవలం యూట్యూబర్లను టార్గెట్ చేయడం వివాదాస్పదమైంది. యూట్యూబ్ పెట్టుకున్న జర్నలిస్ట్ లకు ఎమర్జెన్సీపించేలా రేవంత్ రెడ్డి

# కేంద్రం పద్ధతి మారాల్సిందే..

న్యూఢిల్లీ,భారత దేశం ఒక సమాఖ్య రాజ్యమని, రాష్ట్రాలు అభివృద్ధి చెందితేనే దేశం ముందుకు పోతుందని తెలంగాణ డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క అన్నారు. గురువారం కేరళ రాజధాని తిరువనంతపురంలో 16వ ఆర్థిక సంఘం రాష్ట్ర ఆర్థిక మంత్రుల సమ్మేళనంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క పాల్గొన్నారు. రాష్ట్రాలకు న్యాయమైన వాటాలో నిధులు అందడం లేదని దీర్ఘకాలంగా వస్తున్న డిమాండ్ల నేపథ్యంలో దక్షిణాది రాష్ట్రాలతో పాటు పంజాబ్ అభిప్రాయాలను తెలుసుకునేందుకు నిర్వహించిన కాన్‌క్లేవ్‌లో ఆయన మాట్లాడారు.

వాటా పెంచాల్సిందే..

రాష్ట్రాలు వసూలు చేసి కేంద్రానికి అందిస్తున్న పన్నుల ఆదాయంలో తిరిగి రాష్ట్రాలకు 41 శాతం మాత్రమే అందుతున్నదని, దీన్ని కనీసంగా 50 శాతానికి పెంచేలా కేంద్రానికి సిఫారసులు చేయాలని భట్టి విక్రమార్క 16వ ఫైనాన్స్ కమిషన్‌కు సూచించారు. గతంలో అనేక రాష్ట్రాలు ఈ అంశంపై కేంద్రానికి విజ్ఞప్తి చేసినా కేంద్రం పట్టించుకోకపోవటం పట్ల విచారం వ్యక్తం చేశారు. రాష్ట్రాలు అభివృద్ధి చెందితే దేశమూ ముందుకు పోతుందని, ఈ విషయంలో పార్టీలకు అతీతంగా రాష్ట్రాలకు కేంద్రం నిధులు విడుదల చేయాలని అభిప్రాయపడ్డారు.

ఇన్ని ఆంక్షలా?

సెస్, సర్‌చార్జీల పేరుతో కేంద్రం వసూలు చేసే నిధులలో రాష్ట్రాలకు వాటా ఇవ్వాకుండా, పూర్తిగా కేంద్రమే వాడుకుంటోందని భట్టి విక్రమార్క విమర్శించారు. దీంతో పరిమిత ఆర్థిక వనరులతోనే రాష్ట్రాలు సర్దుకోవాల్సి వస్తున్నదని, దీని వల్ల అక్కడ అభివృద్ధి కుంటుబడటమే గాక విలువైన కాలం వృధా అవుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రాల అభివృద్ధికి అవసరమైన



గ్రాంట్ల అంశంతో పాటు కేంద్రం నుంచి అందాల్సిన ఆర్థికసాయం, పన్నులలో వాటా, కేంద్ర సంక్షేమ పథకాల నిధుల కేటాయింపు, వంటి అంశాలలో కేంద్రం పెత్తనంతో దేశం నష్టపోతోందన్నారు. ఫిస్కల్ ఫెడరలిజమే ఈ సమస్యకు పరిష్కారమన్నారు.

కమిషన్‌కు సూచనలు

ఈ సమావేశానికి ఆ రాష్ట్రాల ఆర్థిక కార్యదర్శులతో పాటు 12, 14వ ఆర్థిక సంఘాల్లో పనిచేసిన ఆర్థికవేత్తలు, కేంద్ర ఆర్థిక మంత్రి మాజీ సలహాదారు అరవింద్ సుబ్రమణ్యన్, ఢిల్లీ జేఎన్‌యూ ప్రొఫెసర్లు జయతీఘోష్, ప్రభాత్ పట్నాయక్, ఎకనమిక్–పొలిటికల్ వీక్లీ మాజీ ఎడిటర్ రామ్మోహన్‌రెడ్డి, నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ పబ్లిక్ ఫైనాన్స్ అండ్ పాలసీ డైరెక్టర్ డాక్టర్ కవితారావ్, రిటైర్డ్ ఐఆర్ఎస్ అధికారి ఆర్.మోహన్, పలువురు ఫెలో రీసెర్చ్ స్కాలర్లు, ఎమిరేటస్ ప్రొఫెసర్లు, వివిధ ఆర్థిక పరిశోధనా సంస్థల డైరెక్టర్లు హాజరవుతున్నారు. ఈ సమావేశంలో తీసుకున్న నిర్ణయాలన్నింటినీ సదరన్ స్టేట్స్ కాంక్లేవ్ రిజల్యూషన్స్ పేరుతో 16వ ఫైనాన్స్ కమిషన్‌కు అందజేశారు.

# ఏపీకి ముంచుకొస్తున్న మరో వానగండం!

విజయవాడ: తెలుగు రాష్ట్రాలు ఇప్పుడిప్పుడే వరదల నుంచి కొంచెం కోలుకుంటున్నాయి. ఈ క్రమంలో మరో వానగండం వార్తని వాతావరణశాఖ మోసుకొచ్చింది. మరో వారం రోజుల్లో బంగాళాఖాతంలో మరో అల్పపీడనం ఏర్పడే అవకాశం ఉందంటూ వాతావరణశాఖ అధికారులు ప్రకటించారు. ఈ అల్పపీడనం బలపడి వాయుగుండంగా మారి ఏపీ ఐపు కదిలే అవకాశాలు మెండుగా కనిపిస్తున్నాయి. దీంతో ఉత్తర కోస్తాకు సమీపంగా రుతుపవన ద్రోణి కొనసాగుతుండటంతో పాటు. ఈ సీజన్‌లో అల్పపీడనాలు ఏర్పడే అవకాశాలు ఎక్కువగా ఉన్నట్లు అధికారులు తెలిపారు. ఈ ప్రభావంతో సెప్టెంబరు చివరి వారంలో మళ్లీ వానలు పడే అవకాశాలున్నాయని అధికారులు వివరించారు. ఇప్పటికే బుడమేరు వాగు పొంగడంతో విజయవాడ పరిసర ప్రాంతాల ప్రజలు వరదలో జనజీవనం అస్తవ్యస్తం అయిన సంగతి తెలిసిందే. ఇప్పుడిప్పుడే జనం వరద గుప్పిట నుంచి కొద్దిగా బయటకు వస్తున్నారు. వరదల వల్ల ఇంట్లో ఎన్నో విలువైన వస్తువులు, సర్టిఫికేట్లు, బట్టలు నీటి పాలయ్యాయి. దీంతో ప్రజలకు దిక్కు తోచని స్థితిలో ఉన్నారు. మరోవైపు టూ వీలర్స్, ఫోర్ వీలర్స్ వరదల కారణంగా పనికిరాకుండా పోయాయి. వరదల కారణంగా చాలా మంది ప్రజలు కట్టుకున్న బట్టలు తప్ప మరేమి లేకుండా నడిరోడ్డు మీద నిలబడ్డారు. మొత్తంగా వరదల కారణంగా ఇపుడిపుడే తేరుకుంటున్న ప్రజలకు బంగాళాఖాతంలో మరో అల్ప పీడనం అంటూ వస్తున్న వార్తలతో బెంబేలెత్తిపోతున్నారు. శుక్రవారం



నాడు అన్నమయ్య, తిరుపతి, చిత్తూరు , శ్రీకాకుళం, పార్వతీపురం మన్యం, జిల్లాల్లో అక్కడక్కడ తేలికపాటి నుంచి భారీ వర్షాలు పడే అవకాశం ఉన్నట్లు విపత్తుల నిర్వహణశాఖ తెలిపింది. మరోవైపు ఉత్తరాంధ్రను వణికించిన వాయుగుండం ఒడిశాలో తీరం దాటిన తరువాత తీవ్ర అల్పపీడనంగా బలహీనపడింది. తరువాత వాతావరణం అనుకూలించడంతో మళ్లీ వాయుగుండంగా మారిన సంగతి తెలిసిందే. ఈ వాయుగుండం ప్రభావంతో రాజస్థాన్, మహారాష్ట్ర, మధ్యప్రదేశ్, ఉత్తర్‌ప్రదేశ్ రాష్ట్రాల్లో భారీ నుంచి అత్యంత భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణశాఖ తెలిపింది. ఎగువ రాష్ట్రాల్లో వర్షాల ప్రభావంతో గోదావరి మరింత ఉద్ధృతంగా మారుతుందనే ఆందోళన ముంపు ప్రాంతాల ప్రజల్లో వ్యక్తమవుతోంది.

# హైదరాబాద్‌లో అనుభవ కేంద్రాన్ని ప్రారంభించిన బ్రిక్ అండ్ బోల్ట్




హైదరాబాద్,వినియోగదారుల కేంద్రీకృత పరిష్కారాలకు గుర్తింపు పొందిన భారతదేశంలోని ప్రముఖ సాంకేతిక ఆధారిత నిర్మాణ రంగ కంపెనీ బ్రిక్ అండ్ బోల్ట్, హైదరాబాద్‌లో తమ సరికొత్త ఎక్స్‌పీరియన్స్ సెంటర్ (ఈసీ)ని ప్రారంభిస్తున్నట్లు వెల్లడించింది. మాదాపూర్‌లో ఉన్న ఈ ఆధునిక సదుపాయం దేశవ్యాప్తంగా ఆస్తి యజమానుల కోసం నిర్మాణ ల్యాండ్‌స్కేప్‌ను మార్చడంలో బ్రిక్ అండ్ బోల్ట్ నిబద్ధతను హైలైట్ చేస్తుంది. ఈసందర్భంగా బ్రిక్ అండ్ బోల్ట్ సహ వ్యవస్థాపకుడు, సీఈఓ జయేష్ రాజ్‌పురోహిత్ మాట్లాడుతూ,బ్రిక్ అండ్ బోల్ట్ కోసం హైదరాబాద్ అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న మార్కెట్‌లలో ఒకటిగా నిలిచిందన్నారు. ప్రస్తుతం 200 ప్రాజెక్ట్‌లు ఇక్కడ కొనసాగుతున్నాయన్నారు. అపారమైన వృద్ధి సామర్థ్యం కలిగిన డైనమిక్ మార్కెట్‌గా, తమ కొత్త అనుభవ కేంద్రం మరింత ఆకర్షణీయంగా, పారదర్శకంగా, విశ్వసనీయమైన నిర్మాణ అనుభవాన్ని అందించడానికి తమ లక్ష్యంను కలిగి ఉందన్నారు. బ్రిక్ అండ్ బోల్ట్ సహ వ్యవస్థాపకుడు, సిటిఓ అర్పిత్ రాజ్‌పురోహిత్ మాట్లాడుతూ తమ అన్ని అనుభవ కేంద్రాలన్నింటిలో స్థిరత్వాన్ని కొనసాగించడానికి తాము అంకితభావంతో ఉన్నామన్నారు. స్థానిక ప్రాధాన్యతలకు అనుగుణంగా తమ బ్రాండ్ ప్రమాణాలను రూపొంది స్తున్నామన్నారు. తమ హైదరాబాద్ ఈసీని నాణ్యత, బ్రిక్ అండ్ బోల్ట్ టేబుల్‌పైకి తీసుకువచ్చే పారదర్శకతను ప్రత్యక్షంగా అనుభవిస్తూ, కస్టమర్‌లు తమ నిర్ణయాలపై నమ్మకంగా ఉండగలిగేలా రూపొందించ బడింద న్నారు.

# చంద్రబాబు సర్కార్.. ఐదారుగురు ఐపీఎస్‌లపై వేటు?



విజయవాడ:సీఎం చంద్రబాబుపై నేతల నుంచి ఒత్తిడి పెరుగుతోందా? ప్రభుత్వం ఏర్పడి మూడు నెలలు గడిచినా కొందరు అధికారుల విషయంలో ప్రభుత్వం ఎందుకు సైలెంట్‌గా ఉంది? బెజవాడ వరదలతో సీఎం చంద్రబాబుకు క్లారిటీ వచ్చిందా? వరద బాధితులను రెచ్చగొట్టడం వెనుక కొందరి అధికారుల ప్రమేయముందా? వీటిపై ఏపీ ప్రజలు తలో విధంగా చర్చించుకుంటన్నారు. వివాదాస్పద ఐపీఎస్, ఐఏఎస్ అధికారుల విషయంలో చంద్రబాబు సర్కార్ కీలక నిర్ణయం తీసుకోనున్నట్లు తెలుస్తోంది. మాజీ ఎంపీ, ఎమ్మెల్యే రఘురామకృష్ణంరాజు కస్టోడియల్ టార్చర్, కాదంబరి జెత్వానీ కేసు, బెజవాడ వరదల్లో కొందరు అధికారుల వ్యవహారశైలి నేపథ్యంలో వేటుపడడం ఖాయమని ప్రభుత్వ వర్గాల నుంచి బలంగా వినిపిస్తోంది. వీరిలో కొందరు ఐపీఎస్‌లు టాప్ పొజిషన్‌లో ఉన్నారు. ఆ కేసులకు సంబంధించి విచారణకు రావడంలేదట సీనియర్ అధికారులు. ఈ నేపథ్యంలో వారిపై వేటు వేయాలని భావిస్తోందట కూటమి ప్రభుత్వం. వైసీపీ ప్రభుత్వంలో ఇబ్బందులు ఎదుర్కొన్న ముంబై నటి కాదంబరి.. ఏపీ ప్రభుత్వం మారిన తర్వాత రంగంలోకి దిగేసింది. ముంబై నుంచి విజయవాడ వచ్చి తనకు జరిగిన అన్యాయం గురించి విచారణ అధికారులకు చెప్పింది. కొందరు ఐపీఎస్‌లపై పిర్యాదు చేసింది.

ఈ కేసు విచారణ నిమిత్తం పిలిచినా కొందరు ఐపీఎస్‌లు మొండికేసినట్టు తెలుస్తోంది. ఈ క్రమంలో ఆయా అధికారులను సస్పెండ్ చేయాలని భావిస్తోందట. దీనివల్ల విచారణకు ఎలాంటి అడ్డంకులు ఉండవన్నది ప్రభుత్వ ఆలోచన. అలాగే మాజీ ఎంపీ, ఎమ్మెల్యే రఘురామ కృష్ణరాజు కస్టోడియల్ టార్చర్ వ్యవహారంపై ప్రభుత్వం దృష్టి సారించినట్లు తెలుస్తోంది. ప్రభుత్వం మారిన తర్వాత ఎమ్మెల్యే రఘురామకృష్ణరాజు పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ కేసు విచారణ ఒక అడుగు ముందుకు.. నాలుగు అడుగులు వెనక్కి అన్నచందంగా మారింది. ఈ నేపథ్యంలో అందులో ప్రమేయమున్న అధికారులపై వేటు వేస్తే విచారణ వేగవంతం అవుతుందన్నది ప్రభుత్వం భావిస్తోంది. ఇక బెజవాడ వరదల్లో కొందరు ఐపీఎస్, ఐఏఎస్ మద్దతుదారులు.. వరద బాధితులను రెచ్చగొట్టినట్టు ప్రభుత్వం దృష్టికి వచ్చింది. కొందరు వ్యక్తులు ఓ గ్రూప్‌గా ఏర్పడి సహాయ కార్యక్రమాలు చేసినట్టు హైప్ క్రియేట్ చేసి వరద బాధితులను రెచ్చగొట్టి ప్రభుత్వానికి వ్యతిరేకంగా మాట్లాడించారని తేలింది. దీని వెనుకున్న అధికారులపై దృష్టి పెట్టింది. ఇందులో వివాదాస్పద ఐపీఎస్‌లకు లింకు ఉన్నట్లు తేలింది. అంతేకాదు ఉదయం–సాయంత్రం డీజీపీ ఆఫీసులో అందుబాటులో ఉండాలని ఆదేశాలు ఉన్నప్పటికీ, చాలామంది అధికారులు రాలేదని తెలుస్తోంది. జరిగిన.. జరుగుతున్న పరిణామాలను గమనించిన కూటమి సర్కార్.. కొందరు ఐపీఎస్‌లపై వేటు వేయాలనే నిర్ణయించినట్టు అంతర్గత సమాచారం.

# చంద్రబాబు,ఉత్తమ్ భేటీ వెనుక ఉన్న రహస్యం ఇదా..!

హైదరాబాద్,ఇప్పటికే తెలంగాణ రాష్ట్రంలో ఇద్దరు ఎమ్మెల్యేల మధ్య నెలకొన్న వివాదం రచ్చగా మారింది. రాష్ట్రవ్యాప్తంగా వీరి వ్యవహారం చర్చకు దారితీసింది. ఏకంగా దాడులు చేసుకునే వరకూ పరిస్థితి వెళ్లడంతో ఒకవిధంగా నిన్న హైదరాబాద్‌లో టెన్షన్ వాతావరణం కనిపించింది. ఎమ్మెల్యేలు కౌశిక్ రెడ్డి, అరికెపూడి గాంధీల మధ్య సవాళ్లు, ప్రతిసవాళ్లు కొనసాగాయి. అయితే.. ఈ వివాదంలో ప్రాంతీయత కూడా తెరమీదకు వచ్చింది. కౌశిక్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ.. అరికెపూడి గాంధీ ఆంధ్రకు చెందిన వ్యక్తి అంటూ.. తెలంగాణ అంటే ఏంటో చూపుతామంటూ వార్నింగ్ ఇచ్చారు. దీంతో ఆ వ్యాఖ్యలు కాస్త దుమారం రేపాయి. కౌశిక్ రెడ్డి వ్యాఖ్యలతో ఆంధ్ర, తెలంగాణ ప్రాంతీయ విభేదాలు మరోసారి తెరమీదకు వచ్చినట్లయింది. ఈ ఎపిసోడ్ ఇలా కొనసాగుతుంటే.. ఏపీలో మరో చర్చనీయాంశమైన ఘటన జరిగింది. ఏపీ ముఖ్యమంత్రి, తెలంగాణకు చెందిన మంత్రి భేటీ కావడంపై రెండు రాష్ట్రాల్లోనూ ఆసక్తికరంగా మారింది. అయితే.. వారి భేటీపై పలు ప్రచారాలు సైతం వినిపిస్తున్నాయి. తెలంగాణ కాంగ్రెస్ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి నిన్న ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడితో భేటీ అయ్యారు. అయితే.. వీరి భేటీ వెనుక రాజకీయ కారణాలు ఉన్నట్లుగా ప్రచారం జరుగుతోంది. అలాగే.. ప్రభుత్వపరంగానూ ఎలాంటి అంశాలు చర్చకు వచ్చాయనే అంశంపై రకరకాల వాదనలు వినిపిస్తున్నాయి. ఏపీ సీఎం చంద్రబాబుతో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తన భార్య పద్మావతి రెడ్డితో కలిసి భేటీ అయ్యారు. అయితే.. తన చిన్ననాటి స్నేహితుడిని పరామర్శించేందుకు ఉత్తమ్ విజయవాడ వెళ్లినట్లు ఆయన అనుచరులు చెబుతున్నారు. ఆ కార్యక్రమం ముగిశాక చంద్రబాబుతో భేటీ అయ్యారని తెలిపారు. అయితే.. ఈ భేటీ వెనుక ఎలాంటి రాజకీయ ఉద్దేశం కానీ, ప్రభుత్వపరమైన కార్యాచరణ కానీ లేదని వారు వెల్లడిస్తున్నా.. దాని వెనుక పెద్ద రహస్యమే దాగి ఉందని రాజకీయ వర్గాల్లో చర్చ జరుగుతోంది. ఉత్తమ్ దంపతులు చంద్రబాబుతో భేటీ కావడంపై కాంగ్రెస్ అధిష్టానం ఉ



న్నట్లుగా ప్రచారం జరుగుతోంది. గతంలో తెలంగాణలో కాంగ్రెస్, టీడీపీ పార్టీల మధ్య పొత్తు అంశంలో ఉత్తమ్ కుమార్ రెడ్డి కీలకంగా వ్యవహరించారు. దాంతో చంద్రబాబుతో ఆయనకు సన్నిహిత సంబంధాలు ఉన్నాయి. ఈ క్రమంలో కాంగ్రెస్ హైకమాండ్ చాలా దూరదృష్టితోనే ఉత్తమ్‌ను చంద్రబాబు వద్దకు పంపినట్లుగా తెలుస్తోంది. కేంద్రంలో బీజేపీ కొలువుదీరడంలో ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు, బిహార్ సీఎం నితీష్ కుమార్ చాలా కీలకంగా మారింది. ఒకవిధంగా చెప్పాలంటే వీరిద్దరి మద్దతుతోనే కేంద్రంలో మరోసారి మోడీ ప్రభుత్వం కొలువుదీరిందనేది బహిరంగ వాస్తవం. అయితే.. నితీష్ కుమార్ బీజేపీపై అసంతృప్తితో ఉన్నట్లు సమాచారం. ఒకవేళ నితీష్ కుమార్ బీజేపీకి మద్దతు ఉపసంహరిస్తే ఆయన కచ్చితంగా కాంగ్రెస్ పక్షాన చేరుతారు. దాంతో కాంగ్రెస్‌కు మరింత బలం చేకూరినట్లు అవుతుంది. ఈ క్రమంలో కేంద్రంలో కీలకంగా ఉన్న చంద్రబాబు మద్దతు కూడా కూడగడితే కాంగ్రెస్‌కు మరింత బలం పెరుగుతుందని అధిష్టానం ఆలోచన అని తెలుస్తోంది. అందుకే.. కాంగ్రెస్ హైకమాండ్ ఉత్తమ్‌ను దూతగా పంపించిందని ప్రచారం జరుగుతోంది. భవిష్యత్ ప్రణాళిక కోసమే ఉత్తమ్ చంద్రబాబును కలిశారనే టాక్ నడుస్తోంది.

# ప్రభుత్వానికి హైకోర్టులో ఊరట..




హైదరాబాద్,బీఆర్ఎస్ హయాంలో చత్తీస్‌గఢ్ నుంచి విద్యుత్ కొనుగోళ్ల వ్యవహారంపై తెలంగాణ ప్రభుత్వం హైకోర్టులో పిటిషన్ దాఖలు చేసింది. కాగా, ఈ కేసులో తెలంగాణ ప్రభుత్వానికి హైకోర్టులో ఊరట లభించింది. విద్యుత్ కొనుగోళ్లకు సంబంధించిన బకాయిలు చెల్లించకపోవడంతో పవర్‌గ్రిడ్ కార్పొరేషన్ ఫిర్యాదు చేసింది. ఈ మేరకు నేషనల్ నోడ్ డిస్పాచ్ సెంటర్ తెలంగాణ డిస్కమ్‌లను విద్యుత్ బిడ్‌లలో పాల్గొనకుండా నిషేధించింది. రూ.261 కోట్ల బకాయిలు చెల్లించాలని పవర్ గ్రిడ్ ఫిర్యాదు చేసింది. విద్యుత్ కొనుగోలు బిడ్‌లో పాల్గొనకుండా రాష్ట్ర ప్రభుత్వం అడ్డుకున్న నేపథ్యంలో.. ట్రాన్స్ కో–జెన్ కో సీఎండీ రోనాల్డ్ రాస్ హైకోర్టుకు వెళ్లారు. ఈ క్రమంలో నేషనల్ లోడ్ డిస్పాచ్ సెంటర్ నిర్ణయంపై హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. తెలంగాణ ప్రభుత్వం విద్యుత్ కోసం వేలం వేసేందుకు అనుమతించాలని ఎన్ఎల్‌డీసీని ఆదేశించింది. దీంతో విద్యుత్ కొనుగోలు బిడ్డింగ్‌లో పాల్గొనేందుకు ప్రభుత్వానికి అడ్డంకి తొలగిపోయింది.

# కేసీఆర్ తొందరపాటు.. డిస్కంలకు గ్రహపాటు..!

హైదరాబాద్, గత ప్రభుత్వ నిర్వాకంతో తెలంగాణ విద్యుత్ సంస్థలకు ఊహించని పరిస్థితి ఎదురైంది. కేసీఆర్ హయాంలో జరిగిన ఛత్తీస్ గఢ్ విద్యుత్ కొనుగోలు ఒప్పందాలకు సంబంధించి రూ.261 కోట్లు చెల్లించాలని నేషనల్ లోడ్ డిస్పాచ్ సెంటర్‌కు పవర్ గ్రిడ్ కార్పొరేషన్ ఫిర్యాదు చేసింది. దీంతో తెలంగాణ డిస్కంలు విద్యుత్ బిడ్లలో పాల్గొనకుండా నేషనల్ లోడ్ డిస్పాచ్ సెంటర్ అడ్డుకుంది. గత్యంతరం లేక రాష్ట్ర ప్రభుత్వం హైకోర్టులో లంచ్ మోషన్ పిటిషన్ దాఖలు చేసింది.

రూ.261 కోట్లు కట్టాల్సిందేనా?

ఇప్పటికే ఈ వివాదంపై సెంట్రల్? ఎలక్ట్రిసిటీ రెగ్యులేటరీ కమిషన్?ను తెలంగాణ డిస్కంలు ఆశ్రయించాయి. వివాదం సీఈఆర్?సీ పరిధిలో ఉండగా పవర్? గ్రిడ్ కార్పొరేషన్? తీసుకున్న నిర్ణయంపై హైకోర్టులో వాదనలు వినిపించనుంది రాష్ట్ర ప్రభుత్వం. అవసరం లేకున్నా గత ప్రభుత్వం ఛత్తీస్ గఢ్ నుంచి కారిడార్లను ముందుగానే బుక్? చేసుకుంది. కేవలం 1000 మెగావాట్ల కారిడార్ సరిపోతుండగా అనవసరంగా మరో 1000 మెగావాట్ల విద్యుత్ సరఫరాకు అడ్వాన్సు బుక్ చేసింది. ఆ తర్వాత ఆ కారిడార్‌ను అర్థాంతరంగా రద్దు చేసుకుంది. ఈలోగా జరగాల్సిన నష్టం జరిగిపోయింది. వాడినా వాడకున్నా పరిహారం కింద రూ.261 కోట్లు కట్టాల్సిందేనని, తెలంగాణ డిస్కంలకు నోటీసులు జారీ అయ్యాయి. అవగాహన లేకుండా కారిడార్ ఒప్పందం చేసుకోవటం వల్లే ఈ సమస్య తలెత్తిందని నిపుణులు సైతం ఆందోళన వ్యక్తం చేశారు.

బీఆర్ఎస్ ప్రభుత్వం వల్లే!

ప్రత్యేక రాష్ట్రంగా తెలంగాణ ఏర్పాటైన తర్వాత, ఎడాపెడా విద్యుత్ ఒప్పందాలు చేసుకుంది కేసీఆర్ ప్రభుత్వం. వాటిలో ఛత్తీస్ గఢ్ మార్వా థర్మల్ కేంద్రం ఒప్పందం ఒకటి. 1000 మెగా వాట్ల విద్యుత్ కొనుగోలుకు సంబంధించి అగ్రిమెంట్ చేసుకుంది అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వం. తర్వాత ఇంకో 1000 మెగావాట్లు కొంటామని కేసీఆర్ ప్రకటించారు. నిజానికి అప్పటికి రెండు రాష్ట్రాలకు లింక్ అయ్యే పవర్ కారిడార్ లేనే లేదు. అయితే, నార్తర్న్, ఈస్టర్న్, సదరన్ రీజియన్‌కు లింక్ చేసే వార్ధా, నిజామాబాద్ 765 కేవీ డబుల్ సర్క్యూట్ పవర్ ట్రాన్స్‌మిషెన్ లైన్‌ను అప్పటికి పవర్ గ్రిడ్ కార్పొరేషన్ నిర్మిస్తోంది. ఇందులో 1000 మెగావాట్ల కొనుగోలు కోసం కేసీఆర్ ఒప్పందం చేసుకున్నారు. 2017లో కారిడార్ నిర్మాణం పూర్తవ్వగా, మొదటి ఎంవోయూ ప్రకారం 1000 మెగావాట్ల విద్యుత్ కోటాను వాడుకున్నారు. తర్వాత, ఇంకో 1000 మెగావాట్ల కరెంట్ కోసం అడ్వాన్స్‌గా పవర్ గ్రిడ్ కారిడార్‌ను బుక్ చేసుకున్నారు. కానీ, కొన్నేళ్లకు అవసరం లేదంటూ లేఖలు రాశారు. నిజానికి ఒకసారి లైన్ బుక్ చేసుకున్నాక వదులుకుంటే భారీ నష్టం ఉంటుంది. దానికి తగిన పరిహారం కట్టాల్సి వస్తుంది. ఈ నేపథ్యంలో కేంద్ర విద్యుత్ నియంత్రణ మండలి నిబంధనల ప్రకారం, తమకు రూ.261 కోట్ల పరిహారం కట్టాలంటూ



పవర్ గ్రిడ్ లెక్కగట్టి నోటీసులు పంపించింది. కేసీఆర్ తొందరపాటు వల్లే తెలంగాణ డిస్కంలు ఈ భారీ పరిహారం చెల్లించాల్సి వస్తోందని అనేక విమర్శలు వచ్చాయి. ఇదే క్రమంలో నేషనల్ లోడ్ డిస్పాచ్ సెంటర్‌కు పవర్ గ్రిడ్ కార్పొరేషన్ ఫిర్యాదు చేయగా, తాజాగా తెలంగాణ డిస్కంలు విద్యుత్ బిడ్లలో పాల్గొనకుండా ఆదేశాలు వచ్చాయి. దీంతో రాష్ట్ర ప్రభుత్వం హైకోర్టును ఆశ్రయించింది.

## గురుకుల స్పాట్ అడ్మిషన్లపై గందరగోళం

సూర్యాపేట,సూర్యాపేటలోని ఇమామ్ పేట సోషల్ వెల్ఫేర్ రెసిడెన్సియల్ పాఠశాల వద్ద ఉద్రిక్తత పరిస్థితులు నెలకొన్నాయి. నల్లగొండ, సూర్యాపేట జిల్లాలకు సంబంధించిన 5 నుంచి 9వ తరగతి వరకు ఎస్సీ గురుకుల హాస్టల్ జరుగుతున్న స్పాట్ అడ్మిషన్లు గందరగోళంగా మారాయి. దీంతో తమ పిల్లలకు న్యాయం చేయాలని పాఠశాల వద్ద విద్యార్థుల తల్లిదండ్రుల ఆందోళకు దిగారు. గురుకుల పాఠశాలలో ఎన్ని సీట్లు ఉన్నాయో తెలపకుండా స్పాట్ అడ్మిషన్ల ప్రక్రియ చేపట్టారని విద్యార్థుల తల్లిదండ్రులు ఆరోపించారు. 99 సీట్లు ఉంటే 3000 మందిని ఎందుకు పిలిచారని ప్రశ్నించారు. ఉదయం 2 సీట్లే అన్నారు. మధ్యాహ్నం 45 అన్నారు.. ఆందోళన తరువాత 99 అంటున్నారు. అలాగే మంత్రి, ఎంపీ, ఎమ్మెల్యే లేటర్లు ఉన్నాయా అని గురుకుల సిబ్బంది అడుగుతున్నారంటూ తల్లిదండ్రుల ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ÷రైవీలు ఉంటేనే సీట్లు ఇస్తారా అంటూ నిలదీశారు. ఉదయం 8 గంటల నుంచి జ్వరం తో బాధపడుతున్న పిల్లలతో తిండితిప్పలు లేకుండా వస్తే సాయంత్రం అవుతున్నా క్లారిటీ ఇవ్వ కుం డా.. ఎలాంటి వివరాలు అందించడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. విద్యార్థుల తల్లిదండ్రుల ఆందోళనతో భారీగా ట్రాఫిక్ జామ్ ఏర్పడింది.

Printed, Published and Owned by UPPUGALLA SANTHOSH KUMAR H.NO. 10-19/286/1, RAVINDRA NAGAR COLONY, NAGARAM VILLAGE, KEESERA MANDAL, DIST.RANGA REDDY, PIN -500083, TELANGANA, Printed at SRI SAI GRAPHICS 9-52/3, ROAD NO.8, S.V.NAGAR, NAGARAM KEESARA, DIST. RANGA REDDY, PIN -500083, TELANGANA . RNI No : TELTEL/2015/66279 Editor : UPPUGALLA SANTHOSH KUMAR Cell : +918247019090. Email : agranetha@gmail.com